# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 213 | పేజీలు : 08 | గురువారం | 13-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


'ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్ల'

## పథకం ప్రారంభం



- తెలంగాణలో రేపే 'ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్ల' పథకం
- ప్రారంభం:నియోజకవర్గానికి వెయ్యి మందికి లబ్ధి
- బీసీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- విధి విధానాలను రేపు ప్రకటించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ

2

ఆగస్టు 13న ఆ విద్యార్థులకు

## సన్మానం

: మంత్రి అజహరుద్దీన్



2



# మహిళా సంఘాలకు గోదాములు

- పైలట్ ప్రాజెక్టుగా 5 నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు గోదాములు : సీఎం రేవంత్ రెడ్డి
- ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సమీక్షకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు
- ప్రతీ ధాన్యం గింజకు సంబంధించిన బకాయి వసూలు చేయాల్సిందేనని స్పష్టం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

మిల్లర్ల నుంచి ధాన్యం బకాయిలు వసూలు చేయాల్సిందేనని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం బకాయిల విలువకు సమానమైన సొమ్ము వసూలు చేయాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని సీఎం హెచ్చరించారు.గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలకు అవకాశం ఇచ్చి,

రైతులకు సాగునీరు అందేలా, ప్రతి ఎకరాకు నీటి భరోసా కల్పించే దిశగా సమన్వయంతో పనిచేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై రేవంత్ రెడ్డి సమీక్షించారు. తెలంగాణ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పిస్తూ, రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

2

చంద్రబాబు ఒక

## విజనరీ లీడర్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము
- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి

2

జీఆర్ఎంబీ అజెండాపై తెలంగాణ

## సర్కార్ అభ్యంతరాలు




2



## మీరు కొంచెం మారారు

2

మోదీతో ఖర్గే సరదా వ్యాఖ్య

- సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో అరుదైన దృశ్యం
- ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేతల మధ్య సరదా సంభాషణ
- రాజకీయాలకు అతీతంగా నేతల మధ్య కనిపించిన స్నేహపూర్వక వాతావరణం

హైదరాబాద్ పల్స్,డెస్క్

రాజకీయాల్లో నిత్యం విమర్శలు, ప్రతివిమర్శలతో తలపడే అగ్ర నేతలు, ఒకే వేదికపై ఆత్మీయంగా పలకరించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీల మధ్య



2

## 'అనుముల హబ్'

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు అనుముల కొండల్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తన విమర్శల దాడిని మరింత ఉధృతం చేశారు. సీఎం సోదరుడికి సంబంధముందని ఆరోపిస్తున్న టెస్సారక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపుల విషయంలో రూ. 200 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, సీఎం

- మేం 'టీ-హబ్' కడితే..రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు: కేటీఆర్
- సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడిపై కేటీఆర్ విమర్శల దాడి
- మేం టీ-హబ్ కడితే.. రేవంత్ 'అనుముల హబ్స్' తెస్తున్నారని ఎద్దేవా
- సీఎం సోదరుడి సంస్థకు రూ. 200 కోట్ల విలువైన భూమి కట్టబెట్టారని ఆరోపణ
- లక్ష మూలధనం ఉన్న కంపెనీకి భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు డిమాండ్
- ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని, కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి


క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల

## టవర్ల నిర్మాణం

నేడు భూమిపూజ చేయనున్న రేవంత్ రెడ్డి

- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి నేడు భూమిపూజ
- కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్లకు రేపు శంకుస్థాపన చేయనున్న సీఎం
- ఇళ్ల దరఖాస్తులకు ఈనెల 15 వరకు గడువు

2



## చంద్రబాబు అధ్యక్షతన 20వ ఎస్ఐపీబీ సమావేశం...

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన 25 ప్రాజెక్టులకు ఏకగ్రీవ ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా 21,627 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు
- విశాఖ, కర్నూలు, తిరుపతి జిల్లాలకు అత్యధికంగా పెట్టుబడులు
- లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ వంటి నూతన రంగాలపై దృష్టి సారించాలని సీఎం ఆదేశం

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో భారీ పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదముద్ర

ప్రతిపక్షమే సభను

## అడ్డుకుంటోంది

- పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతాం
- ప్రతిపక్షమే సభను అడ్డుకుంటోంది: అమిత్ షా
- విపక్షాల ఆందోళనలపై స్పందించిన అమిత్ షా
- పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమే అంటూ వెల్లడి

2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పార్లమెంటులో విపక్షాల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. జులై 20న సీజేపీ ఇచ్చిన సంసద్ చలో పిలుపు సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దమనకాండను నిరసిస్తూ విపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా



### 'ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్ల'
# పథకం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళలకు స్వయం ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులైన బీసీ మహిళలకు ఉచితంగా ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేసే సరికొత్త సంక్షేమ పథకాన్ని రేపు అధికారికంగా ప్రారంభించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. శ్రమను తగ్గించి, వేగంగా పని చేసుకునేందుకు వీలుగా ఈ అధునాతన ఆటోమేటిక్ మిషన్లను అందించబోతున్నారు.ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు మిషన్లు అందించబోతున్నారు. లబ్ధిదారుల వయోపరిమితి, కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి, అవసరమయ్యే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల వివరాలను మంత్రి రేపు అధికారికంగా వెల్లడిస్తారు. ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించే తేదీలను, ప్రక్రియ మార్గదర్శకాలను ప్రకటించనున్నారు.

### చంద్రబాబు ఒక
# విజనరీ లీడర్

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా అని స్పష్టం చేశారు. సాంకేతికత, పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా అమరావతి నిర్మాణానికి, ఐటీ, పారిశ్రామిక రంగాల పురోగతికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఈ ప్రశంసలపై టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను బహుకరించారు. ఆ పుస్తకంలోని రాజధాని అమరావతి విశేషాలు, ఫొటోలను రాష్ట్రపతి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నిజమైన అభివృద్ధికి చిరునామా అని, ఒక విజనరీ లీడర్ అని రాష్ట్రపతి ప్రశంసల వర్షం కురిపించారు.అంతేకాకుండా, ఎంపీ అప్పలనాయుడి నిబద్ధతను రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతిరోజూ సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరు నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంస్కారం, నిరాడంబరత కలిగిన అప్పలనాయుడిని చూస్తుంటే "నన్ను నేను చూసుకున్నట్లే ఉంది" అని అన్నారు.

# 'అనుముల హబ్'

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి 'అనుముల హబ్స్' ఏర్పాటులో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బుధవారం ఈ అంశంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ స్పందించారు. "తాము నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం టీ-హబ్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం కుటుంబ సభ్యులతో నడిచే, సున్నా ఆవిష్కరణలు, సున్నా ఉద్యోగులతో కూడిన స్కామ్.. అదేనండీ స్కీమ్ అయిన 'అనుముల హబ్స్' సృష్టిస్తున్నారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు, ఎలాంటి ప్రశ్నలు లేకుండా చౌక ధరకే ప్రభుత్వ భూమిని కేటాయిస్తారు. సున్నా పెట్టుబడితో రాత్రికి రాత్రే రూ. 200 కోట్లు సంపాదించినందుకు అనుముల కొండల్ రెడ్డిని 'శతాబ్దపు ఆవిష్కర్త'గా ప్రకటించాలి" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.కేవలం రూ. లక్ష చెల్లింపు మూలధనం, సున్నా ఉద్యోగులు ఉన్న కంపెనీకి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. సుమారు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకే, అంటే గజం రూ. 3,700 చొప్పున కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి కోట్లాది రూపాయలు సంపాదించే ఈ మ్యాజిక్ ట్రిక్‌ను కేవలం అనుముల కుటుంబానికే పరిమితం చేయకుండా తెలంగాణ యువతకు కూడా నేర్పించాలని మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి అన్నారు.టెస్సారక్ట్ సంస్థతో సీఎం సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. కొండల్ రెడ్డి లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్‌లో ఆయన్ను టెస్సారక్ట్ ఛైర్మన్‌గా గుర్తించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ భూ కేటాయింపులకు సంబంధించిన జీవో, భూమి విలువ, అర్హత ప్రమాణాలు, పెట్టుబడి ప్రతిపాదనలు వంటి అన్ని పత్రాలను ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, దీనిపై ముందుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, అవసరమైతే లోకాయుక్తను, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చి, బాధ్యులను శిక్షించే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

# మీరు కొంచెం మారారు

మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకున్న ఓ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది.ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే కుమార్తె రేవతి సూలే వివాహ రిసెప్షన్ ఇటీవల ఢిల్లీలో ఘనంగా జరిగింది. శరద్ పవార్ నివాసంలో నిర్వహించిన ఈ వేడుకకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కరచాలనం చేయడంతో పాటు, ప్రియాంక గాంధీని "ఎలా ఉన్నారు?" అని ఆత్మీయంగా పలకరించారు. "నేను బాగున్నాను సర్, మీరు ఎలా ఉన్నారు" అని ప్రియాంక గాంధీ అడగడంతో, నేను ఎప్పటిలాగే ఉన్నాను అని ప్రధాని మోదీ అన్నారు.ఆ సమయంలో అక్కడే ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకుంటూ, ప్రధాని మోదీని ఉద్దేశించి "ఆప్ థోడా సా బదల్ గయే హో" (మీరు మునుపటి కంటే కొంచెం మారారు) అని చిరునవ్వుతో వ్యాఖ్యానించారు. దీనికి మోదీ ఆశ్చర్యపోతూ "అవునా?" అని బదులిచ్చి, ఖర్గే భుజంపై చేయి వేసి నవ్వారు. వీరి మధ్య జరిగిన ఈ ఆసక్తికర సంభాషణను చూసి రాహుల్ గాంధీ కూడా నవ్వడం వీడియోలో కనిపిస్తోంది.సుప్రియా సూలే కుమార్తె రేవతి, నాగ్‌పూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త సారాంగ్ లఖానీల వివాహం ఈ ఏడాది జూన్‌లో ముంబైలో జరిగింది. తాజాగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఈ రిసెప్షన్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సోనియా గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. రాజకీయంగా తీవ్ర వైరుధ్యాలు ఉన్నప్పటికీ, నేతల మధ్య కనిపించిన ఈ స్నేహపూర్వక వాతావరణం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మహిళా సంఘాలకు గోదాములు

మొదటి పేజీ తరువాయి

తిరిగి ఆ తప్పును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని సీఎం మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూలులో కొంత పురోగతి ఉందన్న సీఎం, ప్రతీ ధాన్యం గింజకు సంబంధించిన బకాయి వసూలు చేయాల్సిందేనన్నారు. బకాయిల వసూలు కోసం విధివిధానాల రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విధివిధానాలపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు.మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చే నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలను పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు సైలో బ్యాగ్ నిర్మాణాల కోసం నియోజకవర్గానికి 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయిస్తామని సీఎం తెలిపారు. దీనిపై రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెట్‌లో ఉన్న గోడౌన్‌లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మహిళ సంఘాలకు గోదాములు నిర్మించాలన్న సీఎం, పైలట్ ప్రాజెక్టుగా 5 నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు గోదాములు నిర్మించాలన్నారు.వీబీజీరామ్?జీలో ఫ్లాట్‌పాంల నిర్మాణానికి అవకాశం ఉన్నందున, విశాలమైన ఫ్లాట్‌పాంలు నిర్మించి జర్మన్ టెంట్లతో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రైవేటు గోదాములు, ధాన్యం నిల్వకు ఉపయోపపడే కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి ధాన్యం నిల్వకు లీజుకు తీసుకోవాలని సీఎం సూచించారు. సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు శేషాద్రి, స్టీఫెన్ రవీంద్ర, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి తూడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టవర్ల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం భూమి పూజ చేయనున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్లతో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు ఉంది.

**అధికారులకు దిశానిర్దేశం**

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. పటిష్ట భద్రత చర్యలు అమలు చేయాలని, హెలిప్యాడ్, రూట్ ప్రాంగణం, పార్కింగ్, వంటివి జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.



# ప్రతిపక్షమే సభను అడ్డుకుంటోంది

మొదటి పేజీ తరువాయి

సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ కార్యక్రమాలను అడ్డుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన అమిత్‌షా ప్రతిపక్షాలు స్పీకర్ లేఖ రాస్తే చర్చకు సిద్ధమన్నారు. పార్లమెంటు నిబంధనల మేరకు చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. అందువల్ల సభలో చర్చ జరగాలా? లేక రచ్చ చేయాలా? అనేది ప్రతిపక్షాలే తేల్చుకోవాలని అమిత్ షా సూచించారు.పార్లమెంట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడిన అమిత్ షా, సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి తాను నిరంతరం పార్లమెంట్‌కు వస్తూ తన ఛాంబర్‌లోనే ఉంటున్నానని తెలిపారు. అయితే ప్రతిపక్షాలు ఉభయ సభలను సజావుగా సాగనివ్వకపోతే తాను సభలోకి వెళ్లి ఏం చేయగలనని ప్రశ్నించారు. నీట్ అంశంపై విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ప్రతి విషయంపైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తుచేశారు. చర్చకు ఒక సమయం నిర్ణయించాల్సి ఉందని, అందుకు ప్రతిపక్షాలు సిద్ధపడాలని అమిత్ షా అన్నారు.

# చంద్రబాబు అధ్యక్షతన 20వ ఎస్ఐపీబీ సమావేశం...

మొదటి పేజీ తరువాయి

లభించింది. పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడులకు బోర్డు ఏకగ్రీవంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 21,627 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

**20వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల పూర్తి వివరాలు:**

1. ఓకెయిర్ గ్రీన్ ఫ్యూయెల్స్: కర్నూలు జిల్లా, రూ.616 కోట్లు, 130 ఉద్యోగాలు
2. జాక్సన్ గ్రీన్ రెన్యూవబుల్: కర్నూలు జిల్లా, రూ.1533 కోట్లు, 250 ఉద్యోగాలు
3. ఎఫ్ పీఈఎల్ రవ్వేద పవర్: విజయనగరం జిల్లా, రూ.480 కోట్లు, 275 ఉద్యోగాలు
4. వారీ క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్: కాకినాడ జిల్లా, రూ.15,000 కోట్లు, 1500 ఉద్యోగాలు
5. ఆరాధ్యా బయోగ్యాస్: కర్నూలు జిల్లా, రూ.143.47 కోట్లు, 595 ఉద్యోగాలు
6. ఉషోదయా బయోగ్యాస్: నెల్లూరు జిల్లా, రూ.143.47 కోట్లు, 595 ఉద్యోగాలు
7. డేటా సెంటర్ హోల్డింగ్స్ ఇండియా: విశాఖపట్నం, రూ.58,743 కోట్లు, 1250 ఉద్యోగాలు
8. మునోథ్ లీథియం బ్యాటరీ లిమిటెడ్: తిరుపతి జిల్లా, రూ.500 కోట్లు, 240 ఉద్యోగాలు
9. ఏఐఎల్ డిక్సన్ ఇండియా లిమిటెడ్: కడప జిల్లా (కొప్పర్తి), రూ.450 కోట్లు, 7000 ఉద్యోగాలు
10. రెన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్: అనకాపల్లి జిల్లా, రూ.85,200 కోట్లు, 1880 ఉద్యోగాలు
11. ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ లిమిటెడ్: విశాఖ జిల్లా, రూ.31,387 కోట్లు, 1000 ఉద్యోగాలు
12. సీఆర్ఆర్ హాస్పిటాలిటీ ఎల్ఎల్‌పీ: తిరుపతి జిల్లా, రూ.192.02 కోట్లు, 200 ఉద్యోగాలు
13. ఆర్కే 2 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: తిరుపతి జిల్లా, రూ.150 కోట్లు, 150 ఉద్యోగాలు
14. సన్ రైజ్ హోటల్స్ ఇండియా లిమిటెడ్: కాకినాడ జిల్లా, రూ.54 కోట్లు, 75 ఉద్యోగాలు
15. జెఎస్పీ హోటల్స్, రిసార్ట్స్ ఎల్ఎల్‌పీ: కృష్ణా జిల్లా, రూ.63.79 కోట్లు, 100 ఉద్యోగాలు
16. పావులూరి హోటల్స్: తిరుపతి జిల్లా, రూ.58.74 కోట్లు, 150 ఉద్యోగాలు
17. అగస్త్యా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్: కర్నూలు జిల్లా, రూ.7799.96 కోట్లు, 1000 ఉద్యోగాలు
18. అక్షత్ గ్రీన్ టెక్ లిమిటెడ్: విశాఖపట్నం జిల్లా, రూ.1600 కోట్లు, 750 ఉద్యోగాలు
19. కోరమాండల్ ఇంటర్నేషనల్: శ్రీకాకుళం జిల్లా (మూలపేట), రూ.2125 కోట్లు, 400 ఉద్యోగాలు
20. హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్: చిత్తూరు జిల్లా (కుప్పం), రూ.880 కోట్లు, 447 ఉద్యోగాలు
21. ఎస్ట్రేలా లాజిస్టిక్స్: విశాఖపట్నం జిల్లా, రూ.90 కోట్లు, 100 ఉద్యోగాలు
22. గణేష్ సాయి మౌనిష స్టీల్ వైర్స్: విజయనగరం జిల్లా, రూ.66 కోట్లు, 120 ఉద్యోగాలు
23. వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్: నెల్లూరు జిల్లా (మనుబోలు), రూ.500 కోట్లు, 2000 ఉద్యోగాలు
24. జయాదిత్యా ఆగ్రో లిమిటెడ్: కర్నూలు జిల్లా, రూ.300 కోట్లు, 350 ఉద్యోగాలు
25. ప్రిసోల్ ఆగ్రో ఇండస్ట్రీస్: నెల్లూరు జిల్లా, రూ.330.71 కోట్లు, 1110 ఉద్యోగాలు

# ఆగస్టు 13న ఆ విద్యార్థులకు సన్మానం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 12: ఆగస్టు 13వ తేదీన మైనారిటీ ప్రతిభావంతుల విద్యార్థులకు సన్మానిస్తామని తెలంగాణ మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి అజహరుద్దీన్ బుధవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-1, గ్రూప్-2లో ప్రతిభ చూపిన మైనారిటీ విద్యార్థులను సన్మానిస్తామని చెప్పుకొచ్చారు. IIT-JEE, జూన్యాజజులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తామని మంత్రి వెల్లడించారు. నూజ, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన TGMREIS విద్యార్థులను సత్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అగ్నిమాపక భద్రత, పౌర సదుపాయాలు, లాజిస్టిక్స్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని తెలిపారు.వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మైనారిటీ విద్యార్థుల విద్యా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. విద్యార్థుల విజయాలు మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు.

### జీఆర్ఎంబీ అజెండాపై తెలంగాణ
# సర్కార్ అభ్యంతరాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీఆర్ఎంబీ అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ నెల 18వ తేదీన జీఆర్ఎంబీ 18వ సమావేశం జరగనుంది. తెలంగాణ ప్రాజెక్టులపై మూడు అంశాలు అజెండాలో పెట్టడంపై అభ్యంతరం తెలిపింది. సమ్మక్క బ్యారేజీకి అనుమతులు నిలిపివేయాలనే అంశాన్ని తొలగించాలని కోరింది. తెలంగాణ ప్రాజెక్టుల నూజ అనుమతుల వివరాల అంశం కూడా వద్దని తెలిపింది. CWC-TAC, MoJS ఇచ్చిన అనుమతుల సమీక్ష అంశంపైనా ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ అంశాలపై ఇప్పటికే జీఆర్ఎంబీలో విస్తృతంగా చర్చించామని వెల్లడించింది. గతంలో ఏపీ అభ్యంతరాలను జబౌజ పరిశీలించి తిరస్కరించిందని తెలంగాణ సర్కార్ వాదించింది. GWDT అవార్డు, జబౌజ మార్గదర్శకాల ప్రకారమే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. మూడు అంశాలను అజెండా నుంచి డ్రాప్ చేయాలని జీఆర్ఎంబీకి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సవరించిన అజెండా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

# ఆల్వాల్లో 18 వ నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం

**అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో**

**ఆగష్టు 12, ఆల్వాల్, హైదరాబాద్ పల్స్ న్యూస్:** పేదలకు, భక్తులకు అండగా నిలుస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆషాడ మాస చుక్కల అమావాస్య సందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో 18వ నెల అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతి అమావాస్య రోజున క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలకు సంఘం పెద్దపీట వేస్తోంది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు, నిరుపేదలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సంఘ సభ్యులు స్వయంగా భోజనం వడ్డిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు. సమాజ సేవే పరమ ధర్మంగా భావించి ప్రతి నెలా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి అవసరమైన వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు.18వ నెల అమావాస్య అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలు,దాతలు, సంఘ సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులకు సంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.అన్నదాతలుగా సహకరించిన వారు అయిత సత్యం, తడక వెంకటేష్, తోడుపునూరి బాలేశ్వర్, అమర బల్లేష్, బెల్ది రమేష్, బచ్చు నగేష్, గంగా మల్లేష్, నంగునూరు సత్యనారాయణ, నేతి రూపేష్, మంచాల ప్రభాకర్, గజవాడ శ్రీను, పొద్దుటూరు శంకర్, మార్పిడి విశ్వనాథం, నాగిళ్ల వెంకటేశం, అమర్ జానగిరి, ఎర్రం రవీందర్, రాయకంటి శ్రీనివాస్, పొద్దుటూరి నాగేశ్వరరావు, పాలకుర్తి నరేష్ కుమార్, కొత్త శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, గంగా విజయ్ కుమార్, వీరభద్ర క్యాటరింగ్ శ్రీనివాస్, సుధాకర్, బాలకృష్ణ ఎల్ఐసి, గంగా శ్రవణ్ కుమార్, లక్ష్మణ్ సార్ అల్వాల్, నాగమల్ల వెంకటేశం, మల్యాల సందీప్, వి. నరసింహారావు, తేలుకుంట మహేష్ కుమార్, జూలకంటి వెంకటేష్, అయిత రమేష్, గోలి



వేణుగోపాల్, బూరుగు యాదగిరి, బంధం శ్రీధర్, వినేష్ కుమార్, చిదర శ్రీహరి, చౌక్కా భాస్కర్, అశ్వత్ నారాయణ, శ్రీధర్ జనప్రియ, తోట వెంకటేశం, బాశెట్టి కృష్ణమూర్తి, కామిని సంతోష్, నాన్నగారి వినెష్, దోసపాటి బిక్షపతి, సకిలం నారాయణ, రమేష్ వెంకటాపురం తదితరులు.

# ఆషాడ మాస చుక్కల అమావాస్య అన్నదాన కార్యక్రమం

**ఆర్య వైశ్య సంఘం,శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్, ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఆగష్టు 12, హస్మత్ పేట్,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సికింద్రాబాద్ సర్కిల్ 3 లోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ 262 డివిజన్లో గల హస్మాతపేట్ చౌరస్తా వద్ద గల శ్రీ శ్రీ శ్రీ శివదుర్గా ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో బోయిన్పల్లి ఆర్యవైశ్య సంఘం అమావాస్య అన్నదాన కమిటీ, శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసం చుక్కల అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీ శ్రీ శ్రీ శివదుర్గా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద నైవేద్యాన్ని ఆలయంలో సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఓల్డ్ బోయినపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పీసీసీ సెక్రటరీ దండుగుల యాదగిరి,ప్రాజెక్ట్ చైర్మన్ ఎలకంటి సత్యమూర్తి, వైస్ చైర్మన్ ఎలకంటి పూర్ణ చందర్ వాసవి అమ్మ వారి చిత్రపటానికి పూల మాల వేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధులకు శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో వాసవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పాల ఆశోక్ గుప్తా, వైస్ చైర్మన్ ఎలకంటి పూర్ణ చందర్, కోశాధికారి గందే రామకృష్ణ గుప్తా, సెక్రటరీ నాగిశెట్టి గుప్తా,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గందే గౌరీ శంకర్ గుప్తా,సెక్రటరీ తాటిపల్లి శ్యామ్ సుందర్ గుప్తా,కోశాధికారి బి. శ్రీనివాస్, సతీష్, శేఖర్, ఎం.హరిబాబు, రమేష్, కె. శ్రీనివాస్, ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బ నాగ రాణి, సెక్రటరీ కపర్తి లేఖ్య, కోశాధికారి మాఖం వాణి,మాజీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, సౌమ్య ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో 'కాపుబిడ్డ' కవి గంగుల సాయిరెడ్డి పరిశోధన వ్యాసాల సంకలనం ఘనంగా ఆవిష్కరణ

**ముఖ్య అతిథిలుగా హాజరైన డా.జిల్లెల చిన్నారెడ్డి, (రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్), భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో, 'కాపుబిడ్డ' కవి గంగుల సాయిరెడ్డి స్మారక సాహిత్య సమితి సహకారంతో "పరిశోధన వ్యాసాల సంకలనం"ఆవిష్కరణ సభ బుధవారం భువనగిరి రామకృష్ణాపురంలోని అమేయ కృష్ణ కళా సెంటర్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ మరియు ముఖ్యమంత్రి ప్రజావాణి ఇంచార్జ్ డా. జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథి మరియు గ్రంథ ఆవిష్కర్తగా, భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ గౌరవ అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డా. జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ, 'కాపుబిడ్డ' కవి గంగుల సాయిరెడ్డి సాహిత్యం తెలంగాణ ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఆయన రచనలు బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పాయని కొనియాడారు. ఈ పరిశోధన వ్యాసాల సంకలనం విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతుందని, యువత సాహిత్యాన్ని చదివి స్ఫూర్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు.మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్య పరిరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. గంగుల సాయిరెడ్డి కవిత్వం నేటి తరానికి ఆదర్శమని, భువనగిరిలో ఇటువంటి సాహిత్య కార్యక్రమాలకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి (ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్) ని మున్సిపల్ చైర్మన్ తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శిపొత్నాక్ ప్రమోద్ కుమార్, రాష్ట్ర రైస్ మిల్లర్ సంఘం కార్యదర్శి పసుపు నూరి నాగభూషణం తో పాటు స్థానిక కవులు, రచయితలు, సాహితీ మేధావులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# సమన్వయంగా కలిసి పనిచేస్తేనే విజయం

**డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 12, నరసింహులపేట :** సమన్వయంగా కలిసి ఉంటేనే విజయం సాధ్యమవుతుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించిన మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన మండల పార్టీ అధ్యక్షుడుగా ఎంపికైన బొబ్బ సోమిరెడ్డిని, మాజీ అధ్యక్షుడు జినుకల రమేష్ ను శాలువాతో సన్మానించి ఇద్దరు సమన్వయంతో కలిసి పనిచేసి మహాభారతంలో శ్రీకృష్ణ, అర్జునుడిలా పార్టీని బలోపేతం దిశగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ చేరికల మీద దృష్టి పెట్టి,చేసిన పనులను ప్రజలకు చేరవేయాలని అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం అని పేదల పక్షాన నిలుస్తుందని అన్నారు.అభివృద్ధి పనులు సిసి రోడ్లు, వీధి దీపాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ఏర్పాటు చేసిందని చేసిన అభివృద్ధిని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, మాజీ అధ్యక్షుడు జినుకల రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుగులోతు బాబురావు, నర్సింహులపేట గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య, దాసరోజు రాజశేఖర్, సీనియర్ నాయకుడు నెలకుర్తి



చంద్రారెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జి చిర్ర సతీష్ గౌడ్,శేరి రామకృష్ణ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దశ్రు నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠంగా నర్సింహులపేట పీఆర్టీయూ ఎన్నికలు




**మండల అధ్యక్ష బరిలో ఇద్దరు నాయకులు**

**ఉపాధ్యాయులలో నువ్వా నేనా అన్నట్టు పోటీ**

**నేడే పీఆర్టీయూ టీఎస్ ఎన్నిక.!**

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 12, నర్సింహులపేట :** నర్సింహలపేట మండల ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూ టీఎస్) మండల అధ్యక్ష పదవి ఎన్నికల కోసం తీవ్ర పోటీ నెలకొంది. మండల అధ్యక్షుడి రేసులో ఇద్దరు ముఖ్య నాయకులు పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. తమ తమ పాఠశాలల్లో కంపనింగ్ పనిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధాన కార్యదర్శి బరిలో కూడా ఇద్దరు ఉన్నట్లు సమాచారం. ఆశావహులు ఎవరికి వారే తనకు అనుకూలంగా ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నేడు పీఆర్టీయూ జిల్లా కమిటీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు సమాచారం. మండల అధ్యక్ష పదవి ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మండల అధ్యక్ష బరిలో ఇద్దరు నాయకులు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో అధ్యక్ష పీఠం ఎవరికి దక్కనుందోనని ఉత్కంఠ నెలకొంది. ఉపాధ్యాయుల ఎవరికి అధ్యక్ష పదవి కట్టబెడతారో వేచి చూడాల్సిందే.

# మహిళల ఆరోగ్యాన్ని రక్షించడమే మా ప్రభుత్వ బాధ్యత : ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**శారాజిపేటలో మహిళా సంఘుల మహిళలకు ఆరోగ్య పరీక్షల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించనున్న ఉచిత ఆరోగ్య పరీక్షల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కుటుంబాల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యాన్ని కాపాడటం మా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అవసరమైన ఆరోగ్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల మహిళలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకుని తగిన వైద్యం పొందేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బీర్ల ఐలయ్య తెలిపారు.

# సీతారామ ఆలయంలో కళాకారుల ప్రత్యేక పూజలు

**ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు**


**గాజులరామారం, ఆగస్టు 12,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** కూకట్పల్లి నియోజకవర్గంలోని గాజులరామారం సీతారామ ఆలయంలో కళాకారులు హేమంత్, శంకర్, నర్సింహులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు,భక్తులు వారికి స్వాగతం పలికారు.



# ఘనంగా టీ.ఆర్.9 టీవీ అధినేత తూర్పు రమేష్ జన్మదిన వేడుకలు

పలువురి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ, వేడుకల నిర్వహణ

**ఆగష్టు 12, దమ్మాయిగూడ హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
ప్రోత్సాహం ఇచ్చే నాయకత్వం ప్రతిభను గుర్తించే మనసు,ప్రజా సమస్యలపై రాజీలేని వైఖరి, ఛానల్‌కు సీఈఓ మాత్రమే కాకుండా మీతో కలిసి పనిచేసే ప్రతి ఒక్కరిలో "నేను సాధించగలను" అనే నమ్మకాన్ని నింపే నాయకత్వం. జర్నలిజం అనేది కేవలం వార్తలను ప్రసారం చేయడం కాదు ప్రజల కష్టాలను సమాజం ముందుకు తీసుకురావడమే అని నిరూపించి బాధితుల, ప్రజల కష్టాలకు గొంతుకగా అండగా నిలవడం. అధికారులను ప్రశ్నించడం. ప్రజలకు న్యాయం జరిగే వరకు సమస్య కోసం పోరాడడం వంటి అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ జర్నలిజానికి ప్రాధాన్యతనిస్తూ టీ.ఆర్ 9 టీవీ ని ముందుకు తీసుకెళ్లడంలో మీ పాత్ర ప్రత్యేకమైనది. మీ ప్రోత్సాహమే మా ఆత్మవిశ్వాసం ఒక జర్నలిస్టు రాసే ప్రతి వార్త వెనుక ఎన్నో సవాళ్లు ఉంటాయి. అలాంటి సమయంలో "నిజాన్ని నిర్భయంగా రాయండి.ప్రజల పక్షాన నిలబడండి అంటూ ప్రోత్సహించే నాయకత్వం జర్నలిస్టులకు కొండంత బలం. మీరు అందించే ప్రోత్సాహం. మీరు ఇచ్చే మార్గదర్శకత్వం మీరు చూపించే ధైర్యం మీరు కల్పించే అవకాశాలు టీ.ఆర్.9 టీవీ కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ మరింత ఉత్సాహంతో పనిచేసే శక్తిని అందిస్తున్నారు. ఎదిగే వారిని ప్రోత్సహించడం మీ ప్రత్యేకత ప్రతిభ ఉన్నవారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం, కష్టపడి పనిచేసే వారిని అభినందించడం, తప్పులుంటే సూచించడం, ముందుకు వెళ్లే వారికి అండగా



నిలవడం ఇవన్నీ మంచి నాయకత్వానికి నిదర్శనాలు. మీ నాయకత్వంలో పనిచేసే ప్రతి జర్నలిస్టు మరింత నేర్చుకోవాలని, మరింత ఎదగాలని, ప్రజల సమస్యలపై మరింత బాధ్యతతో పనిచేయాలని మీరు అందించే ప్రోత్సాహం ఎంతో విలువైనది. మీరు ఇచ్చే ఒక్క మాట ప్రోత్సాహం. ఒక జర్నలిస్టుకు ఎన్నో అడుగులు ముందుకు వేసే ధైర్యాన్ని ఇస్తుంది. ప్రజల సమస్యలే లక్ష్యం నిజాయితీతో ముందడుగు సమాజంలో ఎక్కడ సమస్య ఉన్నా అక్కడి ప్రజల గొంతుకను వినిపించాలనే లక్ష్యంతో టీ.ఆర్.9 టీవీ ముందుకు సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో టీ.ఆర్.9 టీవీ చేస్తున్న కృషి అభినందనీయం. ఈ ప్రయాణానికి నాయకత్వం వహిస్తూ సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న తూర్పు రమేష్ కు జన్మదినం సందర్భంగా పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు రమేష్ నాయకత్వంలో, సారథ్యంలో టీ.ఆర్.9 టీవీ మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని వారి ప్రోత్సాహంతో మరెందరో జర్నలిస్టులు ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజల పక్షాన టీ.ఆర్.9 టీవీ గొంతుక మరింత బలంగా వినిపించాలని అభిమానులు, రాజకీయ నాయకులు,టీ. ఆర్.9 టీవీ న్యూస్ ఛానల్ యాజమాన్యం, రిపోర్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు. వారి జీవితంలో ప్రతి రోజు విజయంతో నిండాలని, వారి అడుగులు మరింత ఉన్నత విజయాల వైపు సాగాలని, తూర్పు రమేష్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని టీ.ఆర్.9 టీవీ కుటుంబాన్ని మరింత ముందుకు నడిపిస్తూ జర్నలిస్టులకు మరింత అండగా నిలుస్తూ ప్రజల గొంతుకగా టీ.ఆర్.9 టీవీని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మనసారా కోరుకున్నారు. ఈ సందర్భంగా టీ.ఆర్.9 టీవీ ప్రధాన కార్యాలయంలో మరియు ఇందిరా నగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అందరితో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని వారు చూపే అభిమానం ఎన్నటికీ మారువలెనని తెలిపిన తూర్పు రమేష్ తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన ఫుట్బాల్ శిక్షణ శిబిరం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, సిద్దిపేట జిల్లా:**
పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్, సిద్దిపేట జిల్లాలో నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ జాతీయస్థాయి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని విద్యాలయ ప్రధాన చార్యులు దాసి రాజేందర్ తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరం ఈనెల ఆగస్టు 1వ తేదీ నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్ ఆవరణలో నిర్వహింపబడింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జవహర్ నవోదయ విద్యాలయ లోని మొత్తము 76 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 48 మంది బాలురు మరియు 28 మంది బాలికలు ఉన్నారు. ఈ శిక్షణ శిబిరము అండర్ 14 అండర్ 17 మరియు అండర్ 19 క్యాటగిరీలలో జరిగింది. అండర్ 14 క్యాటగిరిలో బాలికలు ఎవరు లేరు. ఈ శిక్షణ శిబిరానికి సి ఆర్ నర్సింలు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్, కోచ్గా వ్యవహరించారు. అదేవిధంగా మరియొక సీనియర్ కోచ్ ప్రకాష్ కూడా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరానికి ఇన్చార్జిగా ప్రిన్సిపల్ దాసి రాజేందర్ మరియు కోఆర్డినేటర్ గా వీరేందర్ సింగ్ వ్యాయామ ఉపాధ్యాయుడు వ్యవహరించారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులు జవహర్



నవోదయ విద్యాలయ, డిబ్రుగర్ జిల్లా అస్సాం రాష్ట్రం మరియు జవహర్ నవోదయ విద్యాలయ, సోనిత్పూర్ జిల్లా, అస్సాం రాష్ట్రంలో ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరిగే నవోదయ విద్యాలయ జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొననున్నారు.ఈ విద్యార్థిని విద్యార్థులుగా టీం మేనేజర్ గా జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్, ఉప ప్రధానాచార్యులు మోహన్ రాథోర్ మరియు ఎస్కార్ట్ టీచర్స్ గా జిజు పి. సోమన్, అఖిల్, సౌరవ్, కొత్తాయి మరియు రేణుక వ్యవహరించనున్నారు. ఈ ఎస్కా టీచర్స్ అందరూ హైదరాబాద్ రీజియన్ లో వివిధ నవోదయ విద్యాలయాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయ ఉపాధ్యాయు నిలు. గత 12 రోజులుగా వీరందరూ క్రీడాకారులందరికి ఫుట్బాల్ క్రీడలో మేలుకోవలన్ని నేర్పించారు. పాసింగ్ ,డ్రిబ్లింగ్, టీం కోఆర్డినేషన్, ప్లేయింగ్ ఎట్ వేరియస్ పొజిషన్స్, షూటింగ్ ఇత్యాది మేలుకవలు నేర్పించారు. ఈ శిక్షణ కార్యక్రమము ఉదయము 6 గంటలకు ప్రారంభమై మద్య మద్యలో కాస్త విరామంతో సాయంత్రము 5 గంటల వరకు గత 12 రోజులుగా కొనసాగింది. క్రీడాకారులందరూ కఠిన సాధన చేశారు. బాలురకు మరియు బాలికలకు విడివిడిగా మెదక్ మరియు ములుగు స్కూళ్ల నుంచి వచ్చిన ఫుట్బాల్ టీం లతో ప్రాక్టీస్ మ్యాచులు నిర్వహించారు. బుధవారం రోజు జరిగిన ఒక కార్యక్రమంలో వీరందరికీ ఫుట్బాల్ కిట్ అందజేయడం అయినది. ఈ కిట్లో జాగింగ్ షూస్, ఫుట్బాల్ షూస్, ట్రాక్ సూట్ విత్ ప్యాంట్, ఫుట్బాల్ జెర్సీ విత్ షార్ట్ మరియు గోల్ కీపర్ గ్లౌస్ ఉన్నాయి.ఇంతటి చక్కటి శిక్షణ కార్యక్రమాన్ని జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్, సిద్దిపేట్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించినందుకు తామెంతో ఆనందిస్తున్నామని విద్యాలయ ప్రధాన చార్యులు దాసి రాజేందర్ ఉప ప్రధానాచార్యులు మోహన్ రాథోర్, వ్యాయామ ఉపాధ్యాయులు వీరేంద్ర సింగ్ మరియు రేణుక మరియు ఇతర విద్యాలయ సిబ్బంది తెలియజేశారు. నవోదయ విద్యాలయ సమితి జాతీయస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ లో కూడా హైదరాబాద్ ప్రాంతీయ జట్టు తప్పక విజయం సాధించి ప్రథమ స్థానంలో ఉంటుందన్న ఆశాభావాన్ని ప్రిన్సిపాల్ వ్యక్తపరిచారు. జాతీయస్థాయి టోర్నమెంట్లో పాల్గొనేందుకు రేపు ఉదయము వీరు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి తెలంగాణ ఎక్స్ప్రెస్ లో పయనించనున్నారు.

# ఎన్.హెచ్ -163 ను అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన ఎంపి చామల

భువనగిరిలో పార్లమెంట్ నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో కీలకమైన రోడ్డు భద్రత
మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన ఎంపి చామల

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** న్యూఢిల్లీ, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో అనేక ముఖ్యమైన రోడ్డు మౌలిక వసతులు మరియు భద్రతా పనులను వేగవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో ఎంపీ పలు కీలక ప్రాజెక్టులపై ప్రాధాన్యతతో కూడిన జోక్యాన్ని కోరుతూ సమగ్ర వినతిప త్రాలను సమర్పించి చర్చించారు.హైదరాబాద్ మరియు వరంగల్ మధ్య ఉన్న ఎన్.హెచ్ -163 ను ఆరు లైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడం ప్రధాన డిమాండ్‌గా ఉంది. ఈ కీలక కారిడార్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, ట్రాఫిక్ కదలికలను చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. విస్తరణ మరియు అనుబంధ మెరుగుదల కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖను కోరారు.అలాగే, ఎన్.హెచ్ -163 పై అనేక రోడ్డు భద్రతా అవసరాలను కూడా ఎంపీ లేవనెత్తారు, వాటిలోఅనంతారం క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్, సర్వీసు రోడ్ల నిర్మాణం. ప్రభుత్వ ఐటీఐ



కాలేజ్ - రామకృష్ణపురం విలేజ్ క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం, అలాగే భువనగిరిలోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో సర్వీసు రోడ్ల నిర్మాణం.స్వర్ణగిరి ఆలయం వద్ద వెహిక్యులర్ అండర్‌పాస్ నిర్మాణం. 12వ వార్డు, పగిడిపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనుల పూర్తి. బీబీనగర్ ఎయిమ్స్ (ఎయిమ్స్) వద్ద మంజూరైన ఆరు లైన్ల ఫ్లైఓవర్ పనుల ప్రారంభం. సింగన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద సర్వీసు రోడ్లతో పాటు అండర్‌పాస్‌ల ఏర్పాటు.నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్.హెచ్ -565 పై నకిరేకల్ - తాటికల్ రోడ్డు విస్తరణ, చందంపల్లి వద్ద ప్రతిపాదిత లూప్ ఫోర్, పద్మనగర్ మరియు ఇనుపాముల వద్ద ఫ్లైఓవర్లు, కోర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, వట్టిమర్తి, పిట్టంపల్లి వద్ద అండర్‌పాస్‌లతో పాటు డ్రైనేజీ మరియు సర్వీసు రోడ్డు పనులతో సహా అనేక రోడ్డు భద్రత మరియు కనెక్టివిటీ అవసరాలను కూడా ఎంపీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్.హెచ్-365 (హైదరాబాద్ - విజయవాడ) పై లక్ష్మారెడ్డి పల్లెం -పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న హనుమాన్ ఆలయం సమీపంలో ఫుట్-ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా పండుగల సమయంలో ఆలయం వద్ద భక్తులు మరియు జనల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దీనివల్ల ట్రాఫిక్ జామ్ మరియు భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని ఎంపీ తెలిపారు.భువనగిరి ప్రజలకు, పరిసర ప్రాంతాల వారికి మెరుగైన కనెక్టివిటీ కల్పించడంతో పాటు రోడ్డు భద్రతను పెంపొందించడం, ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించి రాకపోకలు సజావుగా సాగేందుకు పైన పేర్కొన్న ప్రాజెక్టులు ఎంతో కీలకమని చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన పనులను త్వరితగతిన చేపట్టేందుకు అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేయడంలో కేంద్ర మంత్రి మరియు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సహకారం ఎంతో అవసరమని ఆయన వ్యక్తం చేశారు.

# సిద్దిపేట సురక్ష నేత్రలో భాగంగా గోవిందాపూర్, జబ్బాపూర్‌లో సీసీ కెమెరాలా ప్రారంభం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, సిద్దిపేట జిల్లా :**
సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో 07 సీసీ కెమెరాలు, జబ్బాపూర్ గ్రామంలో 08 సీసీ కెమెరాలను గౌరారం ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రవేశ--నిష్క్రమణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా గ్రామాల ప్రజలు కూడా ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంతో పాటు నేరాల నివారణకు కూడా ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న "సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

# మహాత్మా నగర్ మహంకాళి దేవాలయ 17వ వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు

**ఆగష్టు 12, మహాత్మా నగర్,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్ 6 లోని మహాత్మా నగర్ శ్రీ మహంకాళి దేవాలయ 17వ పునర్నిర్మాణ వార్షికోత్సవం బుధవారం రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా



మల్లికార్జున్ హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భానుక నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ గతంలో తాను బోర్డు మెంబర్‌గా, ఫైనాన్స్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో తన చేతుల మీదుగా పునర్నిర్మించిన ఈ దేవాలయం నేటితో 17 వసంతాలు పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్, రాజు, పోచయ్య, ప్రభు మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.ఇందులో భాగంగా కంటోన్మెంట్ పరిధిలో 5,000 జెండాల పంపిణీని చేపట్టారు. మహాత్మా నగర్లో ప్రతి ఇంటికీ జెండా కట్టే కార్యక్రమాన్ని బానుక నర్మద మల్లికార్జున్ లాంఛనంగా ప్రారంభించారు.

# వర్షాబావ పరిస్థితిలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 12, నర్సింహులపేట**
కౌసల్యాదేవిపల్లి గ్రామంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల మార్పిడిపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వర్షాభావ పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పంటల మార్పిడి విధానం, అనుకూలమైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, పంటల ద్వారా వచ్చే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీవాస్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, ఏయిఓ కళ్యాణి, రైతులు గొట్టిముక్కల నర్సింహ రెడ్డి, వెంకట్, నర్సయ్య, లింగా రెడ్డి, వార్డు సభ్యులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారావు, వెంకయ్య వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్.. ఇప్పటికైనా పిచ్చి మాటలు బంద్ చేయ్ : ఎంపీ చామల



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** సీఎం రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. తన కుటుంబం తప్ప ఎవరూ బాగుపడొద్దని కేటీఆర్ భావిస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ ఇకనైనా పిచ్చి మాటలు మానుకోవాలన్నారు. ఉద్యమ సమయంలో తన కుటుంబ సభ్యులు ఎవరూ రాజకీయాల్లోకి రారని కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. 1600 మంది బలిదానాలతో వచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబంలోనే 5 ఉద్యోగాలు వచ్చాయని ధ్వజమెత్తారు.అమెరికా నుంచి వచ్చిన కేటీఆర్ మంత్రి అయ్యారు. ఎమ్మెల్యే కాకుండా హరీశ్ రావు మంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి కుటుంబంలో ఎవరు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి కాలేదు. సీఎం రేవంత్ రెడ్డి తన ఐదుగురు అన్న, దమ్ముళ్లకు ఏ పదవి అయినా ఇచ్చే అవకాశం ఉంది. కానీ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పాలనలో ఇచ్చినట్లు తన కుటుంబంలో పదవులు ఇచ్చుకోలేదు. అందరికి ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి సోదరునికి అప్లికేషన్ పెట్టుకుంటే భూమి కేటాయించారు.- అని చెప్పారు.పాలమూరు-రంగారెడ్డిపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని మండిపడ్డారు. కాళేశ్వరంలో దండుకోవాలన్న ఆలోచనతో పాలమూరు, రంగారెడ్డిని ఆ పార్టీ పట్టించుకోలేదని చెప్పారు. తెలంగాణ ప్రజలు బాగుపడవద్దని కేటీఆర్ భావిస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ఎవరెవరికి భూములు ఇచ్చారో, ఏ దోస్తులకు, కంపెనీలు కట్టబెట్టారో తమకు అంతా తెలుసని చెప్పారు. కుటుంబంలో పంపకాలు తేడా వచ్చి కవిత కొత్త పార్టీ పెట్టారన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ పిచ్చి మాటలు బంద్ చేయాలని హితవు పలికారు.

## పైపులు వేశారు రోడ్డు వేయడం మరిచారు

### ప్రధాన రహదారి గుంతలమయం, పట్టించుకోని వైనం



**ఆగష్టు 12, సౌజన్య కాలనీ,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
కంటోన్మెంట్ పరిధిలోని వార్డు నెంబర్ 6లో గల ప్రధాన రహదారి పైపుల తవ్వకాలను చేపట్టి రోడ్డు వేయడం మరిచారు. వాహనాల రాకపోకలకు అంతరాయం మరియు అవస్థలు పడుతున్న వైనం.గతంలో బోయిన్పల్లి నుండి బాపూజీ నగర్ వైపు వెళ్లే మరియు ఓల్డ్ బోయిన్పల్లి నుండి బాపూజీ నగర్ కి వచ్చే ప్రధాన రహదారి కావడం పైపు లైన్ కోసం తవ్వకాలు చేపట్టి పైపులు వేసి రోడ్డు వెయ్యకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. రోడ్డు అంతా ఒకవైపు గుంతలు మాయం అవడం వల్ల వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ ప్రధాన రహదారిలో ఉన్నటువంటి గుంతల సమస్యను వెంటనే పరిష్కరించాలని, అక్కడ ఉన్న డ్రైనేజీ మూతలను సరిగా అమర్చకపోవడం డ్రైనేజీ మూతలు ఒకవైపు ఒరిగి ప్రమాదాలకు నిలయంగా మారిందని పలువురు హైదరాబాద్ పల్స్ జాతీయ పత్రిక ద్వారా కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దత్తాయపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్

### పాల్గొన్న తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్ ద్వారా ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం, దత్తాయపల్లి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు, అందె విధంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన పిలుపు మేరకు గ్రామంలో ఇంటింటికీ స్వయంగా వెళ్లి తెలుసుకోవడం జరిగిందనీ తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధ్యాన బోయిన నవీన్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఉప సర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, వార్డు సబ్యులు, ధ్యాన బోయిన రాణి పోచయ్య, నల్ల రాజు, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ మరియు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గుంటి ఆంజనేయులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ధ్యానబోయిన బొందయ్య, జేరిపోతుల చంద్రయ్య,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శులు గొప్ప కొండల్ రెడ్డి, దోన కొండ రాజు, ఎర్రోజు కేదారి చారి, యూత్ అధ్యక్షుడు జేరిపోతుల సాయి తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపురంలో మెడిసిటీ హాస్పిటల్స్ వైద్య బృందంచే

# ఉచిత మెగా వైద్య శిబిరం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బుధవారం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో శ్రీ వినాయక ఫౌండేషన్ మెడిసిటీ హాస్పిటల్స్ వైద్య బృందం ఘనపూర్ మేడ్చల్ వారిచే ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ పద్మశాలి సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, మరియు కంటి పరీక్షలు తో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకట్టు, కనుతులు, థైరాడ్, గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు ,వెన్నుపూస ఆపరేషన్లు, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలకు, మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నల్గొండ జర్నలిస్టులు నాగరాజు లు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది పైగా పాల్గొని వారికి అవసరమైన పరీక్షలు చేయించుకున్నారు మెడిసిటీ హాస్పిటల్స్ వైద్య బృందం వారికి పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, ఉచిత క్యాంపులో 25 మందికి వారికి అవసరమైన శస్త్ర చికిత్స చేయడానికి మెడిసిటి హాస్పిటల్ వైద్య బృందం వారిని ఉచితంగా రఘునాథపురం నుండి బస్సులో హాస్పటల్ తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి మళ్లీ తిరిగి తీసుకురావడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ స్వదునియోగం చేసుకోగలరని డాక్టర్ల బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, సంఘం అధ్యక్షులు బింగి బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు కటకం



పెద్ద వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం సెక్రటరీ సామల భాస్కర్, సంఘం ఉపాధ్యక్షులు నాగేష్ ప్రధాన కార్యదర్శి కటకం నాగేష్, పద్మశాలి నాయకులు, బల్ల నరహరి, బింగి రమేష్, నల్ల అశోక్ వెంగల్ దాస్ వెంకటేశం, బల్ల మహేష్ పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రుద్ర కన్స్ట్రక్షన్స్‌పై సమగ్ర విచారణ జరపాలి ఆకుల సతీష్

### కొనుగోలుదారులు నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి: ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 12, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
దుండిగల్ మండలంలో డొమ్మర పోచంపల్లి, బౌరంపేట ప్రాంతాల్లోని రుద్ర కన్స్ట్రక్షన్స్ / రుద్ర అశోక / జేఎన్ఎస్ కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్టులపై ప్రభుత్వ భూములు, మున్సిపల్ చెందిన ఎమినిటీస్ భూములు, చెరువు శికం భూముల వినియోగం, నిర్మాణ అనుమతులు, డ్రైనేజీ మళ్లింపు తదితర అంశాలపై పూర్తి ఆధారాలతో దుండిగల్ ఎమ్మార్వో/తహసీల్దార్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆకుల సతీష్ తెలిపారు. దోమ్మర పోచంపల్లిలోని రుద్ర రాయల్ విలేజ్-2కు సంబంధించిన సర్వే నంబర్లు 294/పి, 295/పి, 296/పి, 620/పి లోని ప్రాజెక్టు, అప్రోచ్ రోడ్డు, ఎంట్రన్స్ గేట్/ఆర్చ్ దుండిగల్ మున్సిపాలిటీకి గిఫ్ట్ రెడీ చేసిన ఎమినిటీస్ భూమిపై ఉన్నాయో అధికారులు భౌతిక సర్వే ద్వారా నిర్ధారించాలని కోరారు. సర్వే నంబర్లు 615--621లోని అమెనిటీ భూములపై గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్. 3200/2022-ఎస్.ఆర్.ఓ1521 ఆధారంగా విచారణ జరపాలని, మున్సిపల్ భూమి ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని అక్రమ అనుమతులు మరియు అక్రమ ఆర్చి నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, సర్వే నంబర్ 291 ప్రభుత్వ భూమి శేరోశికం ఆక్రమణ భూమి వర్గీకరణ, వినియోగాన్ని నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. గంగాదేవుని చెరువులోకి డ్రైనేజీ/మురుగు నీరు మళ్లిస్తున్నారనే ఆరోపణలపై ఇరిగేషన్ శాఖతో సాంకేతిక విచారణ చేపట్టాలని కోరారు. బౌరంపేటలోని సర్వే నంబర్లు 146, 147 లో రుద్ర/జె ఎన్ స్ /అశోక కన్స్ట్రక్షన్ పేరుతో నిర్మాణం నందు 166/1కు సంబంధించి ప్రభుత్వ భూమి ఆక్రమణ వినియోగం, రోడ్లు, కాంపౌండ్ వాల్స్, షెడ్లు, విల్లా నిర్మాణాలు మరియు అనుమతులపై కూడా సమగ్ర విచారణ జరపాలని మరియు రెండంతస్తుల నిర్మాణం ఎలాంటి మున్సిపల్ హెచ్ఎండిఏ, రేరా అనుమతులు లేకుండానే జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. గతంలోనే ఈ ప్రాజెక్టు రోడ్డు గురించి



వివాదాస్పదమైన అనుమతులు లేని నిర్మాణంపై ప్రస్తుతము అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తక్షణమే ఈ రెండు ప్రాజెక్టులపై రెవెన్యూ, జిహెచ్ఎంసి /మున్సిపల్, ఇరిగేషన్, హెచ్ఎండిఏ , రేరా శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించి భూముల యాజమాన్యం, వర్గీకరణ, హద్దులు, ఆక్రమణ, అక్రమ నిర్మాణ అనుమతులు, మంజూరైన ప్లాన్లు, చెరువు ఎఫ్ టీ ఎల్ /శికం పరిధిని పరిశీలించాలని సతీష్ కోరారు.

# తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 12, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతకు పిలుపునిచ్చారు.ఆగస్టు 13, 2026న మధ్యాహ్నం 2:30 గంటలకు ఐడిపిఎల్ ఎక్స్ రోడ్ నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డి. గిరి వర్ధన్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా వేముల రమేష్, పులి బలరాం, మణి, రావుల పృథ్వీ, నాగదీప్ గౌడ్, విజయ్, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొని, తిరంగా ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటే ఈ తిరంగా ర్యాలీలో సుమారు 500 మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ర్యాలీని శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల సూచనలు మరియు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ విజయవంతం చేయాలని నాయకులు కోరారు."దేశభక్తి చాటుదాం,



తిరంగాను గౌరవిద్దాం, తిరంగా ర్యాలీని విజయవంతం చేద్దాం" అని వారు పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగష్టు 12, నారాయణ ఖేడ్ :**
సంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను తప్పనిసరిగా అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అనేక మంది ఉపాధ్యాయులు తక్కువ వేతనాలతో ఎక్కువ గంటలు పనిచేస్తున్నారని, వారి శ్రమకు తగిన వేతనం అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక, సామాజిక భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంబంధిత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులకు ఇ యస్ ఐ, పి యఫ్ సౌకర్యాలను కల్పించాలని, వేతనాలను బ్యాంకు ఖాతాల ద్వారా పారదర్శకంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయని పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ, కార్మిక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించడం




ప్రభుత్వ బాధ్యత అని చిరంజీవి అన్నారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ సోయల్ పాల్గొన్నారు.

# ప్రజా బాటలో కాంగ్రెస్.. సుమేర్ జైన్‌కు సురేందర్ రెడ్డి ఆశీస్సులు

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 12, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన కాలా సుమేర్ జైన్ బుధవారం ఖమ్మం పట్టణంలోని రాధా కన్వెన్షన్ విల్లాలో వరంగల్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆశీర్వాదం తీసుకుని, డోర్నకల్ పట్టణంలో పార్టీ పరిస్థితులు, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రెండోసారి పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సుమేర్ జైన్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. డోర్నకల్ పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండటమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, పట్టణ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సుమేర్ జైన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి కార్యకర్తను కలుపుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. పదవిని హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రామసహాయం సురేందర్ రెడ్డి సుమేర్ జైన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఆయన ఆశీస్సులు తీసుకున్న అనంతరం సుమేర్ జైన్ పార్టీ శ్రేణులతో కలిసి డోర్నకల్ పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని సంకల్పించారు.



# సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు టి.జే.ఏ వినతి

## జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, తెలంగాణ బ్యూరో :** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ టి.జే.ఏ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. టి.జే.ఏ జిల్లా అధ్యక్షుడు సొల్లేటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎన్. రాజు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టి.జే.ఏ నాయకులు మాట్లాడుతూ... ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు నిరంతరం కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నప్పటికీ జిల్లాలో పలువురు జర్నలిస్టులకు సొంత ఇళ్లు లేవని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం తరఫున ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం విద్యా రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్య అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు అత్యవసర వైద్య పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులతో ప్రత్యేక వైద్య సేవల సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య భద్రత కల్పించేందుకు ప్రత్యేక ఆరోగ్య పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారుజర్నలిస్టులకు ఆర్టీసీ బస్ పాస్ రాయితీ విషయంలో కొన్ని రూట్లలో 1/3 రాయితీ, మరికొన్ని సందర్భాల్లో 1/2 రాయితీ అమలవుతున్న వ్యత్యాసాన్ని తొలగించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఒకే విధంగా 1/3 రాయితీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో పనిచేస్తున్న కాన్స్టిట్యూయెన్సీ రిపోర్టర్లకు కూడా ఈ రాయితీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం, జర్నలిస్టు సంఘాలు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని టి.జే.ఏ ప్రతినిధులు కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలను జిల్లా స్థాయిలో చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిశీలించి, తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టి.జే.ఏ సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు వంగ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్. గణేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాష వేణి, లింగమూర్తి, ట్రెజరర్ సిహెచ్. మహేందర్, ఎస్. భాస్కర్ రెడ్డి, లింగాల బాబు, గుడి భాను, అంబడిపల్లి ఈశ్వర్, గౌస్ పాషా, ఇంతియాజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల నుంచి ప్రజా నాయకత్వం వైపు..
# బీమా నాయక్‌పై పెరుగుతున్న అంచనాలు

**హైదరాబాద్ పల్స్, ఆగస్టు 12, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
పదవులు, అధికారం, ఆర్థిక అండ కంటే ప్రజల మధ్య నిలబడి సంపాదించుకున్న విశ్వాసమే రాజకీయాల్లో అసలైన బలమని నమ్ముతూ ముందుకు సాగుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ బీమా నాయక్, మహబూబాబాద్ జిల్లా ప్రజా ఉద్యమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజా సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే స్పందించడం, బాధితుల తరఫున అధికారులను ప్రశ్నించడం, అవసరమైన సందర్భాల్లో ఉద్యమ బాట పట్టడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకతగా నిలుస్తోంది. గిరిజనులు, అణగారిన వర్గాలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం రాజకీయ అంశాలుగా కాకుండా సామాజిక బాధ్యతగా తీసుకుని ముందుకు సాగుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగించడం ద్వారా బీమా నాయక్ ప్రజల్లో తనకంటూ ఒక స్థానం ఏర్పరుచుకున్నారని పేర్కొంటున్నారు.

**తండ్రి పోరాటానికి కుమారుల తోడ్పాటు**

బీమా నాయక్‌తో పాటు ఆయన కుమారులు శివ వర్మ నాయక్, సూర్య కుమార్ కూడా ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. తండ్రితో కలిసి ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటూ, విద్యార్థుల సంఘాలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. విద్యార్థులు, యువతతో మమేకమై పనిచేయడం ద్వారా కొత్త తరంతో సంబంధాలను బలోపేతం చేసుకుంటున్నారని, భవిష్యత్‌లో సామాజిక ఉద్యమాలకు యువతను భాగస్వాములను చేయాలనే దిశగా ఈ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన వర్గాలు చెబుతున్నాయి. దీంతో బీమా నాయక్ కుటుంబం కేవలం రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడం కాకుండా ప్రజా సమస్యలపై పనిచేసే ఒక బృందంగా రూపుదిద్దుకుంటోందనే చర్చ కూడా సాగుతోంది.



**ప్రజా ఉద్యమాల నుంచి ఎన్నికల రాజకీయాల వైపులి**

బీమా నాయక్ ఇప్పటివరకు సాగించిన పోరాటాలను పరిశీలిస్తే ఆయన రాజకీయ ప్రయాణం క్రమంగా ఎన్నికల రాజకీయాల వైపు మళ్లుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాజకీయ అరంగేట్రం చేయనున్నారనే చర్చ మహబూబాబాద్ జిల్లాలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఉద్యమ నాయకుడిగా సంపాదించుకున్న గుర్తింపును ఎన్నికల రాజకీయాల్లోకి ఎలా తీసుకెళ్తారు? ప్రజా సమస్యలపై ఆయనతో కలిసి నడిచిన యువత, విద్యార్థులు, గిరిజనులు, అణగారిన వర్గాల మద్దతు ఏ మేరకు రాజకీయ బలంగా మారుతుంది? అన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. అధికార పదవి లేకుండానే ప్రజల మధ్య తిరిగి.. ప్రజా సమస్యలనే తన రాజకీయ ఆయుధంగా మలుచుకున్న బీమా నాయక్‌కు రాబోయే ఎన్నికలు మరో కీలక పరీక్షగా మారే అవకాశం ఉంది. ఉద్యమాల ద్వారా ఏర్పడిన ప్రజా పరిచయం ఓట్ల రూపంలోకి మారుతుందా? లేక కొత్త రాజకీయ సమీకరణాలకు దారి తీస్తుందా? అనే అంశం రాబోయే రోజుల్లో మహబూబాబాద్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారనుంది. ప్రజాక్షేత్రంలో మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఎలాంటి తీర్పునిచ్చిన కూడా భీమా నాయక్ స్వాగతిస్తారని తన అభిమానులు తెలుపుతున్నారు..

# సెల్ ఫోన్ టార్చ్ వెలుతురులో వైద్యం.. రాంపూర్ ఆసుపత్రిలో దారుణం!


**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, ఉత్తరప్రదేశ్:**
ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర విద్యుత్ వ్యవస్థల వైఫల్యం బట్టబయలైంది. కరెంటు పోవడంతో వైద్యులు ఓ బాలుడికి మొబైల్ ఫోన్ టార్చ్ వెలుతురులోనే కుట్లు వేసిన ఘటన వెలుగుచూసింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**వైరల్ వీడియో, జాతీయ మీడియా సమాచారం ప్రకారం..**

ఆదివారం రాత్రి 9:30 గంటల సమయంలో అత్యవసర విభాగం (ఎమర్జెన్సీ వార్డు)లో ఈ ఘటన చోటుచేసుకుంది. కాలికి తీవ్ర గాయంతో వచ్చిన ఓ బాలుడికి వైద్యులు చికిత్స అందిస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆసుపత్రిలోని జనరేటర్, ఇన్వర్టర్లు పనిచేయకపోవడం, ఉన్న ఎమర్జెన్సీ లైట్ల వెలుతురు కూడా సరిపోకపోవడంతో.. సిబ్బంది తప్పనిసరి పరిస్థితుల్లో మొబైల్ ఫ్లాష్‌లైట్ సాయంతోనే గాయానికి చికిత్స అందించారు.

**అధికారుల స్పందన:**

ఈ ఘటనపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. మొరాదాబాద్ అదనపు ఆరోగ్య సంచాలకులు డాక్టర్ ప్రదీప్ వర్ష్ణేయ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ద్వారా విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు, కరెంటు పోయిన వెంటనే జనరేటర్ ఆన్ చేయడానికి రెండు, మూడు నిమిషాల సమయం పడుతుందని ఆసుపత్రి సీఎమ్ఎస్ డాక్టర్ బి.సి.సక్సేనా వివరణ ఇచ్చారు.




# నాలుగోసారి కూడా అమ్మాయి పుట్టిందని ఆత్మహత్య చేసుకున్న బాలింత.!



## నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదరు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, నల్గొండ జిల్లా:**
మునుగోడు మండలం చీకటి మామిడి గ్రామానికి చెందిన బాలింత మమత ఆసుపత్రి ఆవరణలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. వారం రోజుల క్రితమే ఆమెకు ప్రసవం జరగగా వరుసగా నలుగురు ఆడపిల్లలు పుట్టడంతో కుటుంబంలో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని బంధువులు తెలిపారు. అత్తింటి వేధింపులే మమత మృతికి కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో షాకింగ్ ఘటన: ప్రయాణికుడి హ్యాండ్‌బ్యాగ్‌లో పుర్రె లభ్యం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, వెబ్ డెస్క్:**
దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భయానక ఘటన చోటుచేసుకుంది. విమానం ఎక్కేందుకు వచ్చిన ఓ ప్రయాణికుడి హ్యాండ్‌బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో కోతి పుర్రె లభించడం కలకలం సృష్టించింది. అయితే, ఢిల్లీ నుంచి హైదరాబాద్ కు వెళ్లేందుకు సదరు ప్రయాణికుడు ఎయిర్‌పోర్టుకు వచ్చాడు. విమానం ఎక్కే ముందు ప్రయాణికుల బ్యాగులను భద్రతా సిబ్బంది పరిశీలిస్తున్న సమయంలో, సదరు ప్రయాణికుడి కేబిన్ బ్యాగ్‌లో ఓ అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించారు. బ్యాగ్‌ను ఓపెన్ చేసి లోతుగా పరిశీలించగా అందులో ఓ పుర్రె కనిపించింది. దానిపై భద్రతా సిబ్బంది ఆరా తీయగా, అది కోతి పుర్రె అని ప్రయాణికుడు ఒప్పుకున్నాడు.

**వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు..**

అనుమతి లేకుండా వన్యప్రాణుల శరీర భాగాలను తరలించడం చట్టరీత్యా నేరం కావడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రయాణికుడిని అదుపులోకి తమ తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యల కోసం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు అతడిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 కింద అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అసలు ఆ పుర్రెను ఎక్కడి నుంచి తెచ్చాడు? ఎందుకోసం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నాడు.. అనే విషయాలపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# యాదగిరిగుట్ట బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పుర వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీ ఎమ్మార్వో నుంచి మొదలై గాంధీ నగర్ మీదుగా యాదగిరి పల్లి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ... మన త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదు. ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక. కోట్లాది భారతీయుల ఐక్యతకు ప్రతీక. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల స్ఫూర్తికి ప్రతీక, యువత దేశ భవిష్యత్తు దేశభక్తి, జాతీయ ఐక్యత, అభివృద్ధి అనే మూడు అంశాలతో యువత ముందుకు సాగాలి. మన దేశాన్ని మరింత బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు మందోజు నరేష్, పలుగుల సురేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు భువనగిరి శ్యాంసుందర్, బేలిదే అశోక్, సీనియర్ నాయకులు రంగ సత్యనారాయణ, రాచకొండ జానకి రాములు, నల్ల వెంకటరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు మిరియాల కృష్ణ, ఆలేటి కర్ణ, కార్యదర్శిలు దొమ్మాట ప్రభాకర్, లంకలపల్లి శ్రీనివాస్, నల్ల వాసుదేవ రెడ్డి, చిత్తర్ల కృష్ణ, గాదె వంశీ, బీజేవైఎం నాయకులు బోడ బుచ్చిబాబు, కర్రె శ్యామ్,కాలురి విజయ్, నరేష్ , సందె ప్రవీణ్, వినోద్ శివరాత్రి వంశీ ఆకుల దేవేందర్, అనిల్, శ్రీనాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు చర్యలు చేపట్టాలి

### పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు చర్యలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎక్కువగా ఉండి ఉపాధ్యాయుడు ఒక్కడే ఉన్నచోట విద్యార్థులకు సరియైన పద్ధతుల్లో బోధన చేయడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివలన విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. జిల్లాల వారిగా తక్కువ విద్యార్థులు ఉండి, ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్న చోటు నుండి విద్యార్థులు ఎక్కువ ఉండి ఉపాధ్యాయులు ఒక్కరు ఉన్నచోటికి సర్దుబాటు చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ సర్దుబాటు చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణని అన్నారు.వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు చర్యలు చేపట్టి, సమస్య పరిష్కారం కోసం అధికారులు స్పందించాలని కోరారు. విద్యా శాఖలో ఖాళీగా ఉన్నటువంటి బోధన, బోధనేతర సిబ్బందిని తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు

## ఇమ్రాన్ ఖాన్ జైల్లోనే మృతి..? జర్నలిస్ట్ వ్యాఖ్యలపై పాకిస్థాన్ ఆర్మీ క్లారిటీ..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12 :**
పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆయన ఆరోగ్యంపై తాజాగా ఓ జర్నలిస్ట్ సంచలన ఆరోపణలు చేశారు. ఇమ్రాన్ ఖన్ జైల్లోనే మరణించి ఉండొచ్చని పాకిస్థాన్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వజాహత్ సయీద్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో కలకలం రేపుతున్నాయి. అయితే ఆయన వాదనపై ఇప్పటివరకూ ఎలాంటి అధికారికంగా ధ్రువీకరణ రాలేదు. ఈ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇమ్రాన్ ఖాన్ ఇప్పటికే మృతి చెంది ఉండొచ్చని ముగ్గురు సీనియర్ పాకిస్థాన్ సైనిక అధికారులు తనకు చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.పాకిస్థాన్ ఆర్మీ, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కలిసి ఇమ్రాన్ ఖాన్ ను దాచిపెడుతున్నారని అమెరికాలో ఉంటున్న జర్నలిస్టు వజాహత్ సయీద్ ఖాన్ తెలిపారు. అయితే ఈ సమాచారాన్ని తాను వ్యక్తిగతంగా దర్యాప్తు చేయలేదని తాను కొన్ని ఛానెల్స్ నుంచి మాత్రమే ఈ సమాచారం తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ 2023 నుంచి రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఆయనపై పలు కేసుల విషయంలో దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ ను కలిసేందుకు కుటుంబ సభ్యులకు కూడా అనుమతి ఇవ్వడం లేదని పాకిస్థాన్ తెహ్రీక్- ఏ- ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ పలుమార్లు ఆరోపణలు చేసింది. ఇమ్రాన్ ఖాన్ కు సరైన వైద్యం అందించడం లేదని స్పష్టం చేస్తోంది.మరోవైపు మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరణించారన్న వదంతులపై పాకిస్థాన్ సైన్యం కీలక ప్రకటన జారీ చేసింది. పాకిస్థాన్ సైన్యానికి చెందిన మీడియా విభాగమైన ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ స్పందిస్తూ.. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని, అడియాలా జైలులో ఖైదీగా ఉన్నారని తెలిపింది. ఖాన్ ఇక తమతో లేరని సీనియర్ పాకిస్థానీ జర్నలిస్ట్ వజహత్ సయీద్ ఖాన్ పేర్కొన్న తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరణించారా..? లేక బతికున్నాడా..? అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది.

## ఐదేళ్లయినా తెరుచుకోని బడులు.. 24 లక్షల మంది బాలికల భవిష్యత్తు అంధకారం!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12 :**
ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబాన్ల పాలన మొదలై ఐదేళ్లు గడుస్తున్నా.. అక్కడి మహిళలకు, బాలికలకు అంధకార స్థితి మారలేదు. ఆధునిక ప్రపంచం సాంకేతికతతో దూసుకుపోతుంటే, ఒక పూర్తి తరానికి చెందిన ఆడపిల్లలను బడికి రాకుండా నిరోధించిన ఏకైక దేశంగా ఆఫ్ఘనిస్థాన్ మిగిలిపోయింది. హైస్కూల్, పైచదువుల గుమ్మం తొక్కకుండా తాలిబాన్లు విధించిన ఆంక్షల వల్ల దాదాపు 24 లక్షల మంది బాలికలు చదువుకు దూరమయ్యారని ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిబంధనల పేరుతో ఓ తరం బాలికల జీవితాలను సర్వనాశనం చేయడం ప్రాథమిక మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన కిందకే వస్తుందని తెగేసి చెప్పింది.

**ఒక్క నిర్ణయంతో 20 ఏళ్ల కష్టం బూడిదపాలు..**
2021 ఆగస్టులో అమెరికా, నాటో దళాలు దేశాన్ని వీడటంతో అధికారంలోకి వచ్చిన తాలిబాన్లు, మొదట హైస్కూల్ స్థాయి బాలికలపై నిషేధం విధించారు. ఆ తర్వాత క్రమంగా యూనివర్సిటీలు, ఉద్యోగాలు , పబ్లిక్ లైఫ్ నుంచి మహిళలను పూర్తిగా పక్కనబెట్టేశారు. 2001 నుంచి 2021 మధ్య కాలంలో ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళా విద్య ఎంతో మెరుగైంది. అప్పట్లో దాదాపు 10 లక్షల మంది వరకు బాలికలు బడులకు వెళ్లే స్థాయికి వ్యవస్థ మారింది. కానీ, తాలిబాన్ల కొత్త ఆంక్షలతో గత రెండు దశాబ్దాలుగా సాధించిన పురోగతి అంతా ఒక్కసారిగా కొట్టుకుపోయిందని యునెస్కో ప్రతినిధి హోదా జబేరియన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రపంచదేశాల ఒత్తిళ్లను త్రోసిపుచ్చిన తాలిబన్లు..**
ఐక్యరాజ్యసమితితో పాటు మానవ హక్కుల సంఘాలు, అంతర్జాతీయ సమాజం , పలు ఇస్లామిక్ దేశాలు ఎంత మొరపెట్టుకున్నా తాలిబాన్ ప్రభుత్వం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. బాలికల చదువు తమ అంతర్గత వ్యవహారమని, ఇందులో విదేశీ ప్రమేయం అవసరం లేదని సమర్థించుకుంటోంది. అయితే, ఐదేళ్ల కాలమనేది పిల్లల విద్యా జీవితంలో చాలా పెద్దదని, ఇది ఏదో తాత్కాలిక విరామం కాదని, ఒక పూర్తి విద్యా సంత్సరాల చక్రాన్నే నాశనం చేయడమని యునెస్కో స్పష్టం చేసింది. బాలికలకు చదువుకునే హక్కును ఎలాంటి షరతులు లేకుండా వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది.

**ఇళ్లలోనే రహస్య పాఠశాలలు:**
పాఠశాలల తలుపులు మూసేసినప్పటికీ ఆఫ్ఘన్ బాలికల భవిష్యత్తు పూర్తిగా నాశనం కాకుండా యునెస్కో స్థానిక




సమాజాల సహాయంతో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. స్థానిక మహిళలు, విద్యావంతుల ఇళ్లలోనే రహస్యంగా కమ్యూనిటీ ఆధారిత అక్షరాస్యత , నైపుణ్యాభివృద్ధి తరగతులను నిర్వహిస్తోంది. దాదాపు వెయ్యి మందికి పైగా శిక్షణ పొందిన టీచర్ల సహాయంతో ఈ కేంద్రాలు నడుస్తున్నాయి. అధికారిక బడులు తెరిచే వరకు ఆఫ్ఘన్ బాలికలను తమంతట తాముగా వదిలేసేది లేదని, అన్ని రకాల మార్గాల్లో వారికి చదువును అందించడానికి కృషి చేస్తూనే ఉంటామని యునెస్కో స్పష్టం చేసింది.

## సామాజిక భద్రత కోసం సిపిఎస్ ఉద్యోగుల పోరాటం

**ఈ నెల 23 చలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు**

**రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, తెలంగాణ బ్యూరో :** ప్రభుత్వ ఉద్యోగులను సిపిఎస్ నుండి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ లోనికి మార్చాలని.. డిమాండ్ చేస్తూ " ఈ నెల 23న చలో హైదరాబాద్" పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా సమావేశమై మాట్లాడుతూ... ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ కోరారు. బాన్సువాడ మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సిపిఎస్ ఉద్యోగులతో సమావేశమై, జూనియర్ కళాశాలలో లెక్చరర్లతో మాట్లాడుతూ నెల 23న భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ భట్టు విఠల్ పిలుపు నిచ్చారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ కోసం చేపట్టిన భారీ బహిరంగ సభలో ప్రతీ సిపిఎస్ ఉద్యోగి బాధ్యతతో పాల్గొనాలని కోరారు. ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల లను సాధించుకోవడానికి ప్రభుత్వం పై ఒత్తిడి చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. "ఒక్కరైతే ఒంటరే అని అందరూ ఒక్కటైతే ఉప్పెనే అని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లు జూనియర్ కళాశాలల కన్వీనర్ యాదగౌడ్, నర్సింలు, రామేశ్వర్ తదితరులు హెచ్చరించారు. అనంతరం " ఈ నెల 23న చలో హైదరాబాద్" పోస్టర్లు ను ఆవిష్కరించారు.గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్ సాధించి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పొందడానికి ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. సిపిఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కోసం. సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్తు కోసం సామాజిక భద్రత కోసం కదం కదం కలిపి లక్షలాదిగా




తరలిరండి అని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ నాయకులు అసిస్టెంట్ ప్రొఫేసర్లు వినయ్ కుమార్, శంకర్ రావు యాదగౌడ్, కామారెడ్డి నాయకులు నర్సింలు, రామేశ్వర్, అంకం విష్ణు, అధ్యక్షులు నీలం నర్సింలు, అధ్యక్షులు మరియు యాదవ్ గౌడ్, శ్రీనివాస్, రమేష్ రావ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీహరికోటకు పోటీగా మరో స్పేస్‌పోర్ట్! రూ.950 కోట్ల ప్రాజెక్ట్ ప్రైవేట్ పరం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, సెంట్రల్ డెస్క్:**
భారత అంతరిక్ష పరిశోధన రంగంలో అపూర్వమైన విప్లవానికి నాంది పడింది. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కలిగిన కీలక నిర్ణయాన్ని తీసుకుంది. తమిళనాడులోని కులశేఖరపట్నంలో సుమారు రూ.950 కోట్ల వ్యయంతో ఇస్రో వేగంగా నిర్మిస్తున్న స్మాల్ శాటిలైట్ లాంచ్ కాంప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను పూర్తిగా ప్రైవేటు కంపెనీలకు అప్పగించనుంది. దీనికి సంబంధించి భారత జాతీయ అంతరిక్ష ప్రమోషన్, ఆథరైజేషన్ సెంటర్ ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ దరఖాస్తులను ఆహ్వానించింది. అంతరిక్ష విపణిలో భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు 2023 స్పేస్ పాలసీ కింద ఈ కీలక అడుగు పడింది.

**శ్రీహరికోట కంటే ఇది ఎందుకు ప్రత్యేకం?**
చిన్న రకం ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకెళ్లే ఎస్ఎస్ఎల్వీ రాకెట్లతో పాటు స్కైరూట్, అగ్నికుల్ వంటి ప్రైవేట్ కంపెనీల రాకెట్ ప్రయోగాల కోసం ప్రత్యేకంగా ఈ స్పేస్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. శ్రీహరికోట నుంచి దక్షిణ దిశగా రాకెట్ ప్రయోగించినప్పుడు శ్రీలంక మీదుగా వెళ్లకుండా 'డాగ్‌లెగ్' మలుపు తిరగాల్సి వచ్చేది.దీనివల్ల ఎక్కువ ఇంధనం ఖర్చయ్యేది. కానీ, తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలో ఉన్న కులశేఖరపట్నం నుంచి ప్రయోగిస్తే నేరుగా అడ్డంకులు లేకుండా దక్షిణ ధ్రువం వైపు రాకెట్లను పంపవచ్చు. దీనివల్ల భారీగా ఇంధనం కలిసి రావడమే కాకుండా, రాకెట్ మోసుకెళ్లే పేలోడ్ సామర్థ్యం కూడా గణనీయంగా పెరుగుతుంది.

ఎవరికి దక్కుతుంది ఈ అవకాశం?: కఠిన నిబంధనలు
ఈ భారీ అంతరిక్ష కేంద్రాన్ని నిర్వహించే కంపెనీల ఎంపిక కోసం ఇన్-స్పేస్ అత్యంత కఠినమైన అర్హతలను విధించింది.
కేవలం భారత్‌లోనే రిజిస్టర్ అయి, కనీసం ఏడేళ్ల అనుభవం ఉన్న స్వదేశీ ప్రైవేట్ దిగ్గజాలకు మాత్రమే ఇందులో అవకాశం.
గత ఏడేళ్ల కాలంలో కనీసం రూ.3,500 కోట్ల విలువైన పెద్ద తరహా మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టిన అనుభవం.
గత ఐదేళ్లలో కనీసం రూ.2,000 కోట్ల సగటు వార్షిక టర్నోవర్ కలిగి ఉండాలి.
కనీసం రూ.1,000 కోట్ల నికర విలువ ఉన్న దిగ్గజ కంపెనీలు మాత్రమే ఈ రేసులో పోటీపడటానికి అర్హులు.
108 దేశాల పోటీని దాటుకుని.. ఇస్రో కల వైపు ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని.



**టెక్నికల్ సపోర్ట్ ఇచ్చే బాధ్యత ఇస్రోదే: నిరంతర సహకారం!**
ఎంపికైన ప్రైవేట్ సంస్థకు ప్రారంభంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇస్రో స్వయంగా సాంకేతిక శిక్షణ, కార్యాచరణ సహకారాన్ని అందిస్తుంది. సదరు సంస్థ వరుసగా మూడు విజయవంతమైన ప్రయోగాలు పూర్తి చేసే వరకు లేదా ఒక సంవత్సరం కాలం పాటు ఇస్రో సైంటిస్టులు దగ్గరుండి మార్గదర్శకత్వం వహిస్తారు. రాకెట్ ప్రయోగాల నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడం ద్వారా, ఇస్రో తన దృష్టిని మరింత సంక్లిష్టమైన గ్రహాంతర ప్రయోగాలు, కీలకమైన అంతరిక్ష పరిశోధనలపై కేంద్రీకరించే అవకాశం లభిస్తు

## చర్చకు నేను సిద్ధం.. విపక్షాలకు అమిత్ షా సవాల్

**ప్రశ్నకైనా సమాధానం ఇస్తా.**

**ప్రతిపక్షాలే ముందుకు రావడం లేదు.. అమిత్ షా.**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, సెంట్రల్ డెస్క్ :**
నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు వచ్చి ప్రకటన చేయాలంటూ ప్రతిపక్షాలు పట్టుబడుతున్న విషయం తెలిసిందే. విపక్షాల ఆందోళనలతో సభా కార్యకలాపాలు ముందుకు సాగడం లేదు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై అమిత్ షా తొలిసారి స్పందించారు. సభలో చర్చకు తాను సిద్ధమేనని కీలక ప్రకటన చేశారు. ఇందుకోసం 24 గంటల సమయాన్ని కేటాయించారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ తానే స్వయంగా సమాధానం ఇస్తానని ప్రకటించారు. చర్చకు తాను సిద్ధమేనని.. మరి మీరు సిద్ధమేనా అంటూ ప్రతిపక్షానికి సవాల్ విసిరారు.బుధవారం నాడు ఉదయం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో షా మాట్లాడారు. తాను చర్చకు సిద్ధంగానే ఉన్నానని.. అయితే, ప్రతిపక్షాలే ముందుకు రావడం లేదని వ్యాఖ్యానించారు. "మధ్యాహ్నం 2 గంటలలోపు స్పీకర్‌కు ఓ లేఖ సమర్పించండి. ఈ అంశంపై ఇవాళ మధ్యాహ్నం 3 గంటల నుంచే చర్చను ప్రారంభిద్దాం. రేపు మధ్యాహ్నం 3 గంటల వరకూ చర్చను కొనసాగిద్దాం. చర్చ సమయంలో నేను సభలోనే ఉంటాను. ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి నేను సిద్ధం. చర్చ జరగాలా లేక సభకు అంతరాయం కలిగించాలా అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలి" అని షా స్పష్టం చేశారు. పార్లమెంటరీ నిబంధనలు, ప్రక్రియల ప్రకారమే సమగ్ర చర్చ జరగాలన్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కావడం సరికాదని పేర్కొన్నారు.

**నేను రోజూ పార్లమెంట్‌కు వస్తున్నా..:**
అదే సమయంలో తాను కనిపించకుండా పోయానని, చర్చ నుంచి పారిపోతున్నానంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై షా తీవ్రంగా స్పందించారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి తాను క్రమం తప్పకుండా పార్లమెంట్‌కు వస్తున్నట్లు చెప్పారు. "నేను ప్రతి రోజూ క్రమం తప్పకుండా పార్లమెంట్‌కు వస్తున్నాను. నా ఛాంబర్‌లోనే కూర్చుంటున్నాను. ఉభయసభల్లో విపక్షాలు సభా కార్యకలాపాలను అడ్డుకుంటున్నాయి. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అంతరాయం కలిగిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలి..? ఆ సమయంలో సభకు వెళ్లినా పెద్దగా ప్రయోజనం ఉండదు" అని షా వ్యాఖ్యానించారు.

**ఎవరు పారిపోతున్నారో ప్రజలే నిర్ణయిస్తారు..**
చర్చకు ముందుకు రాకుండా విపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశానికి సంబంధించిన అన్ని కోణాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇప్పటికే స్పష్టం చేశారని షా పేర్కొన్నారు. కానీ వారు (ప్రతిపక్షాన్ని ఉద్దేశిస్తూ) ఎలాంటి చర్చా జరగనివ్వకుండా గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఎవరు పారిపోతున్నారో ప్రజలే నిర్ణయిస్తారని షా వ్యాఖ్యానించారు. "మా ప్రభుత్వం ఏ అంశంపైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉంది. ఇక్కడ దాచడానికి ఏమీ లేదు. విపక్షాలు లేవనెత్తుతున్న అంశాలన్నింటిపై అన్ని కోణాల్లోనూ చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. నేను సభలో కూర్చొని అందరి మాటలూ వింటా. వాటిని నోట్ చేసుకుని అన్నింటికీ సమాధానమిస్తా" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**ఆయన ఉపన్యాసం వినే ఆసక్తి మాకు లేదు :** రాహుల్ గాంధీ చర్చకు తాను సిద్ధమేనంటూ షా చేసిన ప్రకటనను ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తోసిపుచ్చారు. ఆయన ఉపన్యాసం వినే ఆసక్తి ప్రతిపక్షానికి లేదని వ్యాఖ్యానించారు. "ఆయన చెప్పేది మాకు అనవసరం" అని వ్యాఖ్యానించారు. నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల అణచివేత చర్యలపై సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో షా సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "గత 20 రోజులుగా అమిత్ షా కనిపించడం లేదు. సభకు వచ్చేందుకు ఆయన భయపడుతున్నారు. విద్యార్థులపై దాడులకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు..? ఆందోళనకారులపై కాల్పులకు ఆదేశించింది ఎవరు..? ఈ ఘటనలకు బాధ్యత హోంమంత్రిదే. ఆయన రాజీనామా చేయాలి" అని రాహుల్ డిమాండ్ చేశారు.



# ఆ 8 మంది చేతిలో తెలంగాణ బందీ: మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భూ కుంభకోణాలు, అవినీతి అక్రమాలు విపరీతంగా పెరిగిపోయాయని బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం నలుగురు మంత్రులు, నలుగురు గుత్తేదారుల (కాంట్రాక్టర్ల) చేతుల్లోనే పాలన నలిగిపోతోందని, మరోవైపు 'భూ భారతి' పేరుతో వచ్చి ప్రస్తుతం 'భూహారతి' పేరుతో భూదందాలు సాగిస్తున్నారని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అవకతవకలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయించి, బాధ్యులను జైలుకు పంపుతామని, లక్షల కోట్ల రూపాయలు కక్కిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇప్పుడు ఆ ఫోరెన్సిక్ ఆడిట్ వివరాలను ఎందుకు పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ ఆడిట్ పేరుతో గత ప్రభుత్వ నేతలను బెదిరిస్తూ, బ్లాక్‌మెయిల్ టాక్టిక్స్ ఉపయోగిస్తూ సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో సెక్షన్ 22ఏ (నిషేధిత జాబితా) ను అడ్డుపెట్టుకుని పేద రైతులు, ప్రైవేట్ భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. గతంలో 10 శాతంగా ఉన్న 22ఏ భూముల విస్తీర్ణం, ఇప్పుడు 30 నుండి 40 శాతానికి పెరిగి కోటి ఎకరాలకు చేరుకుందని వెల్లడించారు.రైతులకు చెందిన భూములను ఉద్దేశపూర్వకంగా నిషేధిత జాబితాలో చేర్చి, మంత్రికి 40 శాతం ముడుపులు చెల్లిస్తేనే ఆ జాబితా నుంచి తొలగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టుకు సైతం అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, ఫారెస్ట్ భూముల కన్సాలిడేటెడ్ వివరాలను సమర్పించకుండా దాచేస్తోందని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలో అసెంబ్లీ వేదికగా ప్రకటిస్తూ.. రాష్ట్రంలో రూ.2.5 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంటామని చెప్పారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఒక్క ఎకరం భూమిని కూడా ఎందుకు వాపస్ తీసుకోలేదో సమాధానం



చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య ఉన్న చీకటి ఒప్పందాల వల్లే ఈ భూములను వదిలేస్తున్నారని ఆరోపించారు. హైటెక్ సిటీలో రూ.1,500 కోట్ల విలువైన 12 ఎకరాల కమర్షియల్ ల్యాండ్, కొండాపూర్‌లో రూ.1,600 కోట్ల నుంచి రూ.2,200 కోట్ల విలువైన 41 ఎకరాల భూమి ఫినిక్స్ కంపెనీ నుంచి మంత్రి కుటుంబ కంపెనీలకు ఎలా బదిలీ అయ్యాయో బహిరంగంగా చెప్పాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వానికి బినామీగా ఉన్న సంస్థలు ఇప్పుడు కాంగ్రెస్ నేతలకు బినామీలుగా మారాయని విమర్శించారు.

# జూపల్లి సంపత్ కుమార్ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ౦** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం గంధమల్ల, ఇంద్రానగర్, వాసాల మరి గ్రామాలలో గల జడ్.పీ.హెచ్.ఎస్ పాఠశాలలో జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థం, ఆయన జయంతిని పురస్కరించుకుని సోదరులు జూపల్లి నరేష్, జూపల్లి సురేష్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గంధమల్ల గ్రామ సర్పంచ్ బొత్త రాములు, ఇంద్రానగర్ సర్పంచ్ రామచంద్రం, వాసలమర్రి గ్రామ సర్పంచ్ దొమ్మాట బాబు, వార్డు సభ్యులు జిల్లా గణేష్, రమణ బోయిన చందు, శాగర్ల ఎల్లేష్, జింకల అలివేలు ఎల్లేష్, ముఖ్య అతిథి కల్లూరి రామచంద్రారెడ్డి, శాగర్ల పరమేష్, పాఠశాల హెచ్‌ఎం సుజాత గారు, ఉపాధ్యాయ బృందం మరియు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించడం ద్వారా జూపల్లి సంపత్ కుమార్ జ్ఞాపకార్థాన్ని స్మరించుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



# లారీ డ్రైవర్ అరెస్ట్: డీఎస్పీ సైదా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, జహీరాబాద్ :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని సత్వార్ గ్రామం శివార్లలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ఘోర ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ఈ వివరాలను డీఎస్పీ సైదా వెల్లడించారు. కర్ణాటకలోని తమ స్వగ్రామమైన రాజ్‌గిరాకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, ఒక ట్యాంకర్ ఢీకొట్టడంతో ఈ కూలీలు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం నాడు లారీ డ్రైవర్ రామ్ బూరే యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 105, 106(1), 125(ఎ) కింద కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ రాజు, ఎస్.ఐ వినయ్ కుమార్ పాల్గొన్నారు.




# అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్నా వ్యక్తిపై కేసు నమోదు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:** అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు రాజపేట పోలీస్ వారు తనికి చేయగా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా నితిన్ తండ్రి రాజు అనే వ్యక్తి తన అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా 20 క్వింటాల పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకొని పంచనామా నిర్వహించి రాజపేట ఎస్ఐ మహమ్మద్ తఖియుద్దిన్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎవరయినా అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలించిన డంప్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

# కాలనీ అభివృద్ధి కోసం బీర్ల ఐలయ్యని కలిసిన భరత్ నగర్ సీనియర్ నాయకులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మున్సిపాలిటీ భరత్ నగర్ కు చెందిన సీనియర్ నాయకులు రాచర్ల నరసింహులు చిట్టి మిల్ల ఉదయ్, చింతకింది సిద్ధులు, భోగ సంతోష్, పాము శివ పాము అనిత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధి కోసం సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ కావాలని, అర్హులైన అందరికీ పింఛన్లు అందజేయాలని, 8వ వార్డుకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరడం జరిగింది.



# శైవ ఆలయాలు బీసీలకు సాంస్కృతిక ప్రతీకలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 12, తెలంగాణ బ్యూరో :** సమాజంలో శతాబ్దాలుగా వేళ్లూనుకుపోయిన ఆధిపత్య ధోరణులను, వర్గ శక్తుల గుత్తాధిపత్యాన్ని కేవలం సాధారణ ఎన్నికల రాజకీయాలతో లేదా ఉపరితల నినాదాలతో ఎదుర్కోలేమని చరిత్ర చెబుతోంది. తెలంగాణలోనూ, దేశవ్యాప్తంగానూ అణగారిన వర్గాలు, ముఖ్యంగా బీసీ, ఎస్సీ ఎస్టీ సమూహాలు తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి, హక్కులను సాధించుకోవడానికి సాంస్కృతిక చైతన్యం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో శైవ ఆలయాలు బీసీల సాంస్కృతిక ప్రతీకలుగా ఎలా నిలుస్తాయో, అలాగే ఆధిపత్య రాజకీయాలను ఎదుర్కోవడంలో శైవ మతమును ఉపయోగించి విజయం సాధించవచ్చు.శైవ ఆలయాలు లేదా సాంస్కృతిక ప్రతీకలు" అనేవి ఆత్మగౌరవాన్ని రగిలించడానికి సాంస్కృతిక చైతన్యం ప్రజలను ఆలోచింపజేస్తుంది, కానీ వ్యవస్థను మార్చాలంటే ఆ ఆలోచన సంస్థాగత బలంతో, ఆర్థిక పునాదితో కూడిన రాజకీయ అధికారంగా మారాలి. అప్పుడే ఆధిపత్య వర్గాల గుత్తాధిపత్యాన్ని శాశ్వతంగా ప్రశ్నించడం సాధ్యమవుతుంది.

**సాంస్కృతిక ఆధిపత్యం**

ఇటాలియన్ మార్క్సిస్ట్ తత్వవేత్త ఆంటోనియో గ్రామ్షీ ప్రతిపాదించిన 'హెజెమనీ' (సాంస్కృతిక మరియు నైతిక ఆధిపత్యం) సిద్ధాంతం ప్రకారం, పాలకుల నియంత్రణ కేవలం భౌతిక బలంతో లేదా పోలీసుల లాఠీలతో కొనసాగదు. ప్రజల ఆలోచనా విధానాన్ని, విశ్వాసాలను తమకు అనుకూలంగా మలచుకోవడం ద్వారా పాలితులు తమ సొంత అణచివేతను కూడా 'సహజమైనది'గా అంగీకరించేలా చేస్తారు. ?ఈ సాంస్కృతిక ఆధిపత్యాన్ని ఛేదించాలంటే కౌంటర్-ఆధిపత్య ఉద్యమాలు వల్ల సమాజంలో శతాబ్దాలుగా అణగారిన వర్గాలలో "మేము తక్కువ కాదు" అనే ఆత్మగౌరవం పెరుగుతుంది. చరిత్రలో బీసీ వర్గాలు శ్రమ చేశాయి, సంపదను సృష్టించాయి అనే వాస్తవాలను వెలికితీసి, ఆధిపత్య కథనాలను సవాల్ చేయవచ్చు. భిన్నమైన వృత్తులు, ఆచారాలు కలిగిన బీసీ ఉపకులాలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు శ్రామిక సంస్కృతితో మమేకమైన శైవ క్షేత్రాలు, జాతరలు బలమైన వారధిగా నిలుస్తాయి.

**జానపద సంస్కృతి: బీసీల జీవన విధానం**

భారతీయ సమాజంలో, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో శైవారాధన అనేది కేవలం ఒక మతపరమైన ఆచారం మాత్రమే కాదు; అది అణగారిన బడుగు, బలహీన వర్గాల సాంస్కృతిక జీవనంలో అంతర్భాగం. శ్రామిక దేవుళ్లుగా శివుడు మరియు ఉపదేవతలు: మల్లన్న, వీరన్న, పోచమ్మ, మైసమ్మ వంటి గ్రామ దేవతలతో పాటు, రాజరాజేశ్వర స్వామి (వేములవాడ), మల్లన్న సాగర్ క్షేత్రాలు, వివిధ ప్రాంతాలలోని శివాలయాలు నేరుగా బీసీ, ఎస్సీ, ఎస్టీల శ్రమ సంస్కృతితో, జానపద సంప్రదాయాలతో ముడిపడి ఉన్నాయి.ఈ ఆలయాలు, అస్తిత్వానికి ప్రతీకలు,ఇక్కడ జరిగే జాతరలు, బోనాలు, పట్నాలు వంటి ఆచారాలు కేవలం పూజా విధానాలు కావు; అవి శ్రామిక వర్గాల చరిత్రకు, సామూహిక ఐక్యతకు సజీవ ప్రతీకలు. శైవారాధనలో కనిపించే లౌకికత, కులరహిత ఛాయలు (సాంప్రదాయకంగా) బడుగు వర్గాలకు మానసిక స్థైర్యాన్ని, ధైర్యాన్ని అందించాయి.

**రాజకీయ మరియు ఆర్థిక పునాది**

తెలంగాణలో బీసీలు సంఖ్యాపరంగా అత్యధికులుగా ఉన్నప్పటికీ, కేవలం సాంస్కృతిక గుర్తింపు లేదా ఎన్నికల సమయంలో ఇచ్చే నినాదాలతో మాత్రమే అధికారాన్ని సాధించడం సాధ్యం కాదు.


బీసీ అనగానే అది ఒకే జాతి కాదు. గౌడ, ముదిరాజ్, యాదవ్, మున్నూరు కాపు, పద్మశాలి, బోయా, గొల్ల వంటి అనేక ఉపకులాలు ఉన్నాయి. వీటి మధ్య ఐక్యతను పెంచడానికి సాంస్కృతిక ప్రతీకలు ఒక వేదిక కావాలి.సాంస్కృతిక చైతన్యం అనేది కేవలం ఆరంభ బిందువు మాత్రమే. ఇది క్రమంగా సంస్థాగత బలంతో, ఆర్థిక పునాదితో కూడిన రాజకీయ అధికారంగా మారాలి. చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు, భూపంపిణీ, నాణ్యమైన విద్య వంటి అంశాలపై స్పష్టమైన ఎజెండా ఉండాలి.

**సాంస్కృతిక చైతన్యం - ఆత్మగౌరవం, ఐక్యతకు పునాది**

సాంస్కృతిక గుర్తింపు బీసీలకు గొప్ప బలం. తమ చరిత్రను, శ్రమను, సంప్రదాయాలను గుర్తించుకోవడం ద్వారా "మేము సమాజ నిర్మాతలం" అనే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సాంస్కృతిక ఉద్యమాలు ఇలాంటి ఆత్మగౌరవాన్ని నింపుతాయి. చారిత్రక వాస్తవాలను వెలికితీసి, బీసీల కృషిని గౌరవించే కథనాలు వ్యాప్తి చెందుతాయి. విభిన్న ఉపకులాల సాంస్కృతిక చిహ్నాలు, సాహిత్యం, పండుగలు, కళారూపాలు వాటిని ఒకే వేదికపైకి తెస్తాయి. ఆత్మగౌరవంతో కూడిన ఈ చైతన్యం రాజకీయ, సామాజిక ఏకత్వానికి బలమైన పునాది అవుతుంది.

**ముగింపు** :శైవ ఆలయాలు మరియు వాటితో ముడిపడిన జానపద సాంస్కృతిక ప్రతీకలు బీసీల ఆత్మగౌరవానికి, ఐక్యతకు నిలయాలు. ఈ సాంస్కృతిక చైతన్యాన్ని పునాదిగా చేసుకుని, అణగారిన వర్గాలు తమ రాజకీయ మరియు ఆర్థిక హక్కుల కోసం సమగ్రమైన ఉద్యమాలను నిర్మించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది. సాంస్కృతిక ప్రతీకలు ప్రజలను ఆలోచింపజేస్తాయి, ఆ ఆలోచనే ఐక్యత ద్వారా అధికారాన్ని కట్టబెడుతుంది.

**డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్**
**9177566741**



# క్రీజ్‌ను వదిలి కామెంటరీ బాక్స్‌లోకి..
# రహానే కొత్త అవతారం




భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజింక్య రహానే తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాడు. ఇన్నాళ్లు బ్యాట్‌తో క్రీజ్‌లో పరుగుల వరద పారించిన రహానే, ఇప్పుడు కామెంటరీ బాక్స్‌లో తన గళం వినిపించడానికి సిద్ధమయ్యాడు. ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌తో అతను వ్యాఖ్యాతగా అరంగేట్రం చేయనున్నాడు.దాదాపు 18 ఏళ్ల సుదీర్ఘ ఫస్ట్-క్లాస్ కెరీర్‌కు ఇటీవలే వీడ్కోలు పలికిన 37 ఏళ్ల రహానే, ఇకపై ఆటను మరో కోణంలో విశ్లేషించనున్నాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లివ్‌లో ప్రసారమయ్యే ఈ సిరీస్‌కు అతను కామెంటరీ ప్యానెల్‌లో చేరాడు. భారత్ తరపున 85 టెస్టులు ఆడిన రహానే 12 సెంచరీలు, 26 అర్ధ సెంచరీలతో 5,077 పరుగులు సాధించాడు. అతని అపార అనుభవం అభిమానులకు ఆటను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని భావిస్తున్నారు.ఈ కొత్త బాధ్యతపై రహానే స్పందిస్తూ.. "టెస్ట్ క్రికెట్ అత్యున్నతమైనది. ఇన్నాళ్లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించాక, ఇప్పుడు ఆటను మరో కోణం నుంచి చూడటం గౌరవంగా ఉంది. నా అనుభవాలను పంచుకుంటూ, ఆటలోని వ్యూహాలను, కీలక క్షణాలను అభిమానులకు వివరిస్తాను" అని తెలిపాడు. రహానే చేరికతో తమ ప్రసారాలకు మరింత బలం చేకూరుతుందని సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా బిజినెస్ హెడ్ రాజేశ్ కౌల్ ఆశాభావం వ్యక్తం చేశారు

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.